కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 17 ఫిబ్రవరి 2024 11పేజీలు



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

సూర్య వేములవాడ



2 లో...



# బండి సంజయ్‌ని చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు

## - ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తన ప్రజాహిత యాత్ర సందర్భంగా చేసిన వ్యాఖ్యలు చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదని ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం సిరిసిల్లలోని టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ తన నియోజకవర్గానికి చేసిన పనులు చెప్పమంటే ఉపాధి హామీ, అంగన్వాడీలకు ఖర్చుచేసిన నిధులు చెప్తున్నాడని అన్నారు. ఆయా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఎవరు ఎంపీగా ఉన్న నిధులు వస్తాయని వినోద్ కుమార్ వెల్లడించారు. ఎంపీగా కరీంనగర్ నియోజకవర్గానికి ఏమైనా ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు తీసుకొచ్చారా ? కనీసం నవోదయ విద్యాలయాలైన తెచ్చారా? లేదా ప్రజలకు ఉపాధి కల్పించే సంస్థలు ఏమైనా ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్న కాలంలో కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ పథకంలో నిధులు తెచ్చానని, రైల్వే లైన్ ఏర్పాటుకు (మిగతా 2లో)

# పల్లెల్లో శునకాలతో "వణుకు"

- బయటకు రావాలంటే.. జంకుతున్న జనం
- ప్రత్యేక పాలనలోనైనా.. కుక్కల బెడద తప్పేనా..!
- వింత రోగంతో కుక్కల మృతితో ప్రజల్లో ఆందోళన

సూర్య కాల్వ శ్రీరాంపూర్





2 లో...

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక సిద్ధం చేయాలి

## - నిత్యం తాగునీరు సరఫరా చేయాలి

## -వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

వేసవిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటిని అన్ని గ్రామాలకు నిత్యం సరఫరా చేసేలా పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్ను వసూలు తదితర అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా (మిగతా 2లో)



# మానేర్ రివర్ ఫ్రంట్ పూర్తి చేసేందుకు నిధులు కేటాయించండి

## అసెంబ్లీలో మాజీ మంత్రి గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకుఅప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2016 -17 సంవత్సరంలో అప్పుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రపంచ స్థాయి పర్యాటకులను ఆకర్షించే విధంగా మానేరు వాగుపై450 కోట్లతో మానేరు రివర్ ఫ్రంట్ అనే ఒక గొప్ప ప్రాజెక్టును తీసుకువచ్చిందని.. దానిలో భాగంగా దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటగా తీగల వంతెనను కూడా నిర్మించిందని అసెంబ్లీలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు . నీటిపారుదల, పర్యాటక శాఖల సమన్వయంతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని 70 శాతం పనులు కూడా పూర్తి చేశామని అన్నారు.మరో 39 శాతం పనులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ ను (మిగతా 2లో)

# హరితహారంలో నాటిన ప్రతి మొక్క సంరక్షింపబడాలి

## - పాలిబ్యాగ్ ఫ్రీ నర్సరీలను తయారు చేయాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హరితహారంలో భాగంగా జిల్లాలోని మున్సిపాలిటీలలో నాటిన ప్రతి మొక్క సంరక్షింపబడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హరిత హారం కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హరితహారం కార్యక్రమం ద్వారా నాటిన ప్రతి మొక్క సంరక్షింప బడాలని, మొక్కలకు జియోట్యాగింగ్ (మిగతా 2లో)



# పల్లెల్లో శునకాలతో 'వణుకు'

**సూర్య, తాల్స్ శ్రీరాంపూర్**

గ్రామాల్లో ఓ వైపు ప్రజలు కోతుల వీరంగంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇది చాలదన్నట్లుగా.. మరోవైపు కుక్కల స్వైర విహారంతో భయాందోళనకు గురవుతున్నారు. చిన్నారులు, మహిళలు ఉదయం, పగలు, రాత్రి వేళల్లో రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. గత పాలనలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ప్రజలు పలుమార్లు సర్పంచ్, పాలకవర్గాలకు, అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సర్పంచుల ఎన్నికలను వాయిదా వేసి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన తీసుకొచ్చింది. కనీసం ప్రత్యేక అధికారుల పాలన లోనైనా కుక్కల బెడద తప్పుతుందేమోనని ప్రజలు ఆశిస్తున్నారు.

**కుక్కలకు వింత వ్యాధి.. జంకుతున్న ప్రజలు..**

గ్రామాల్లో కుక్కలకు వింత వ్యాధితో మృత్యువాత పడుతున్నాయి. ఆ వ్యాధి ప్రజలకు సోకుతుందేమోనని బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పాఠశాలలకు పిల్లలను పంపించేందుకు వారి వెంట తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో కొన్ని గ్రామాల్లో పలువురి పై కుక్కలు దాడి చేసిన సంఘటనలు తెలిసిందే. ప్రత్యేక అధికారుల పాలనలో కుక్కల బెడద తప్పుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**వందలాది కుక్కలతో బెంబేలు..**

మండలంలోని ప్రతి గ్రామంలో సుమారు నిత్యం 250 నుంచి 300 వరకు కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నూతన పంచాయతీ రాజ్ చట్టంలో కఠినమైన నిబంధనలు పొందుపరచడంతో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా గత సర్పంచ్, పాలకవర్గాలు వెనకడుగు వేశాయి. ఈ పంచాయతీ చట్టంలో కుక్కలను చంపిన ఫిర్యాదులో సర్పంచ్ ను సదరు జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రంలోని గత సర్పంచ్లు, పాలకవర్గాలు నిర్ణయాలు తీసుకొని పనులు చేయించేందుకు సాహసించ లేదు.

**అడ్డంకిగా మారిన గత చట్టం..**

గత గ్రామపంచాయతీ పాలకవర్గాలకు గ్రామాల్లో కుక్కల బెడదను తొలగించడానికి వాటిని చంపే కార్యక్రమం చేపట్టడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టమే అడ్డంకిగా మారింది. నేటి సమాజంలో నిత్యం సెల్ఫోన్, వాట్సాప్, సోషల్ మీడియా రావడంతో గిట్టని వారు చిత్రీకరించి మీడియాలో వాడే ప్రమాదం పొంచి ఉందని. స్వతహాగా గ్రామాభివృద్ధి కోసం పలు తీర్మానాలు, నిర్ణయాలు తీసుకొని ఉండాల్సిన పరిస్థితి కనిపించలేదు. దీంతో గ్రామాభివృద్ధిలో కొంత అడ్డంకిగా మారింది. గతంలో ప్రజల అభీష్టం మేరకు ఏ పని చేసేందుకైనా సాహసించే పాలకవర్గాలు గత ప్రభుత్వం తీసుకొచ్చిన పంచాయతీ చట్టంకు కట్టుబడి ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది.

**అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.**

**- గుల్ల నరేష్, గుడ్లపల్లి.**



మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల బెడద పెరిగింది. దీంతో ప్రజలు బయటకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక అధికారులు చొరవచూపి ప్రజల అవసరాల నిమిత్తం కార్యక్రమాలు చేపట్టాలి. అందులో భాగంగా అవసరమైతే గ్రామ సభలో తీర్మానాలు చేసి కుక్కల బెడద తప్పించాలి. మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల దాడిలో చాలామంది గాయపడ్డారు. కుక్కలకు వింత రోగం రావడంతో ప్రజలు జంకుతున్నారు. వెంటనే కుక్కల బెడదను అరికట్టాలి.

**కుక్కల బెడద పెరిగిపోతుంది.**

**- మంద సుదర్శన్, ఊశన్నపల్లి.**



మండలంలోని గ్రామాల్లో రోజు రోజుకు కుక్కల వీరంగం పెరిగిపోతోంది. కుక్కలను అరికట్టకపోతే ప్రజల ప్రాణాల మీదకు వచ్చే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు కుక్కల బెడద నుండి కాపాడడానికి కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. చిన్నపిల్లలు, మహిళలు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులు దూరం చేసేందుకు కుక్కల బెడద నుంచి కాపాడాలి.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బంది రాకుండా, అంతరాయం లేకుండా సాఫీగా నీటిని సరఫరా చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. నీటి టాంక్ లు, పైప్ లైన్ లలో లీకేజీ, కనెక్షన్లు ఇవ్వకపోవడం వంటి సమస్యలు ఏమైనా ఉంటే గుర్తించాలన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే స్థానికంగానే పరిష్కరించాలని సూచించారు. ఎక్కువ ప్రభావితం చూపే విధమైన సమస్యలు ఉంటే మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ కలిసి దానిపై దృష్టి పెట్టాలని, సమస్యను పరిశీలించి పరిష్కరించాలని, మరమ్మత్తు, ఇతర పనులను వచ్చే బుధవారం లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటి నుంచే సరైన ప్రణాళికతో ఉండాలన్నారు. ప్రతి ఇంటికి నీరు సరఫరా అయ్యేలా చూడాలని, బోర్ ల ద్వారా నీటిని అందించవద్దని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే బోర్ లపై ఆధారపడాలని అన్నారు.అలాగే నీటిని రోజూ క్లోరినేషన్ చేయించాలని, ప్రతి పది రోజులకు ఒకసారి నీటి ట్యాంక్ లు శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లపై చెత్తాచెదారం ఉండకూడదని, మురికి కాలువల్లో సిల్ట్ తొలగింప జేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇండ్ల నుంచి చెత్త సేకరించాలని, తడి, పొడి చెత్తగా వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఇంటి పన్ను వసూలుపై ఆరా తీసిన కలెక్టర్ ఇప్పటివరకు తక్కువ వసూలు చేసిన గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా మాట్లాడారు. 100 శాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. పంచాయతీల పరిధిలో నూతన భవనాల నిర్మాణానికి చేసుకున్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని, ప్రభుత్వ స్థలాలు, అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు అనుమతి, ఇంటి పన్ను వసూలుతో గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 238 వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాలకు సంబంధించిన వివరాలు పంపించాలని కలెక్టర్ సూచించారు.

**ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి**

ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పని చేసే చోట తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లు అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది ఉండాలని తెలిపారు. కూలీలకు 100 రోజులు పని కల్పించాలని, వేతనాలు వచ్చేలా చూడాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీటిని పట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జెడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ వీర బుచ్చయ్య, మిషన్ భగీరథ ఈ ఈ లు విజయ్, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తిన కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై శుక్రవారం శాసనసభలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గలమెత్తారు..హుజురాబాద్ నియోజక వర్గం లోని రైతన్నలు సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే సమస్య పరిష్కరించాలని అన్నారు. వీణవంకలోని కల్వల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం 70 కోట్లు అవసరం ఉంటుందని వెంటనే నిర్మాణం చేపట్టి కల్వల ప్రాజెక్టు పూర్తి చేస్తే సుమారు 8500 ఎకరాలకు నీళ్లు అందుతాయి అన్నారు. హుజురాబాద్, జమ్మికుంటలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం 16 కోట్లు ఖర్చు అవుతుందని, ఇప్పటికే 40% పనులు పూర్తి అయి ఉన్నాయని మిగతా పనులను పూర్తిచేసి మార్కెట్లు ఏర్పాటు చేస్తే ప్రజలకు మార్కెటింగ్ సులువుగా ఉంటుందని అన్నారు. అలాగే ఉప్పల్ .శనిగరం, చల్లూర్ వావిలాల, గ్రామాలను కొత్త మండల లు చెయ్యాలని వారు కోరారు ,సీఎంఆర్ఎఫ్ కోసం 1200 ఫైల్ పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరగా పూర్తిచేసి నియోజకవర్గ ప్రజలకు చెక్కులు అందించాలన్నారు. 72 వి.వో బిల్డింగులు కూడా పూర్తిచేయాలని అన్నారు. అలాగే హుజురా బాద్ లోని చిలుక వాగు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని దీని కోసం కోటి రూపాయల టెండర్ అయి కూడా ఉందని దానిని రద్దు చేయకుండా పూర్తి చేయాలని అన్నారు. దీంతో ప్రజలకు ఎంతో ఉపయోగపడు తుందని ముఖ్యంగా సమ్మక్క జాతరకు వెళ్లే వారితో పాటు స్మశాన వాటికకు వెళ్లే వారికి సులభంగా ఉంటుందన్నారు. అలాగే



బోర్నపల్లి నుంచి ఇప్పల నర్సింగాపూర్ కు వెళ్లే రోడ్డు కూడా టెండర్ అయి ఉందని దీనిని కూడా రద్దు చేయకుండా పూర్తి చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే హుజురాబాద్ లో చాలా కులాలకు కుల భవనాలు కేటాయించామని అందులో పద్మశాలి రెడ్డి వైశ్య భవనాలు దాదాపు పూర్తయ్యాయని మిగతా కులాల భవనాలు కూడా కట్టించేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాకా లంలో కురిసిన వర్షాలకు చాలా చెక్ డాములు పాడైపోయాయని వాటిని వర్షాకాలం లోపు పునరుద్ధరించాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు.

# మానేర్ రివర్ ఫ్రంట్ పూర్తి చేసేందుకు నిధులు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

అత్యధిక టెక్నాలజీతో పూర్తి చేసేందుకు గుజరాత్ లోని సబర్మతి, సౌత్ కొరియా వంటి నగరాలలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోని బృంద అధ్యయనం చేసి వచ్చిందని తెలిపారు. మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పూర్తయితే కరీంనగర్ ఒక పర్యాటక కేంద్రంగా మారబోతుందని ఆశ భావం వ్యక్తం చేశారు.

# హరితహారంలో నాటిన ప్రతి మొక్క సంరక్షింపబడాలి

(మొదటి పేజీ తరువాయి)

జరపడంతో పాటు వాటికి రీకన్సలేషన్ చేపట్టాలని పేర్కొన్నారు. మొక్కలను అటవీ శాఖ సూచనల మేరకు నాటాలని సూచించారు. జిల్లాలో పెరిగిన మొక్కలను తొలగించాల్సి వచ్చినట్లయితే సంబంధిత పంచాయితీ సెక్రటరి, పిఆర్, లోకల్ బాడీస్ అధికారుల అనుమతులను ఆయా ఏజెన్సీలు కచ్చితంగా పొందాలని ఆదేశించారు. ఇంటింటికి ఇచ్చే మొక్కలలో పూలు, పండ్లు మరియు కూరగాయల మొక్కలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి ఇంటికి అవసరం మెరకే మొక్కలను ఇవ్వడంతో పాటు, ఇచ్చిన మొక్కల సంరక్షణను వారంరోజులకోసారి పర్యవేక్షించాలని తెలిపారు. మల్టిలేయర్, ఇతర మొక్కలకు వాటరింగ్ సక్రమంగా జరగాలని అన్నారు. హెూంస్టీట్ ప్లా%శీ%లేషన్ కొరకు ప్రైమరి బెడ్ లలో మొక్కలను పెంచి జూట్ బ్యాగుల ద్వారా ఇంటింటికి అందించాలన్నారు. పైలెట్ గా పాలి ఫ్రీ నర్సరీలను తయారు చేయడానికి ప్రణాళికను రూపొందించి ఇంటింటి మొక్కలను ప్లాస్టిక్ రహిత బ్యాగులు, బ్యానర్లు లేకుండా అందించేలా ప్రణాళికను రూపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అటవిశాఖ అధికారి బాలామణి, డి ఆర్ డి ఓ శ్రీధర్, డిఎఓ ప్రియదర్శిని, పిడి రవీందర్, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ని చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

కృషి చేశానని, ఈ విషయాలను గర్వంగా చెప్పుకుంటానని ఆయన అన్నారు. కేవలం తమ నాయకులు కేసీఆర్, కేటీఆర్ లను వ్యక్తిగతంగా తిడుతూ రాజకీయం చేయాలనుకోవడం సరికాదని వినోద్ కుమార్ విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పొత్తుల విషయం అధిష్టానం పరిధిలోనిదన్న వినోద్ కుమార్, అదితమ చేతిలో లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి తన హెూదాకు తగినట్లు నడుచుకోవడం లేదని వినోద్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. రైతులకు కనీస మద్దతు ధర తో పాటు అదనంగా క్వింటాల్కు 500 రూపాయల బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ప్రకటించారని, ఆ హామీని ఇప్పుడు అమలు చేస్తున్నారా లేదా స్పష్టం చేయాలన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చి,పరీక్షలు కూడా నిర్వహించిన ఉద్యోగాలకు ఇప్పుడు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తూ తమ ఘనతగా కాంగ్రెస్ పార్టీ చెప్పుకోవడం సిగ్గుచేటు అన్న వినోద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఉద్యోగానికి కూడా నోటిఫికేషన్ ఇయ్యలేదన్నారు. బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రేపు 70వ జన్మదినం జరుపుకుంటున్న సందర్భంగా ఆయన మరింత కాలం పాటు ఆరోగ్యంగా జీవించి తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్,అక్క రాజు శ్రీనివాస్, కుంభాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం దర్శనానికి పోటెత్తారు. సమ్మక్క భక్తులతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడెమొక్కులు చెల్లించుకున్నారు.ప్రాంగణంలోని పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కళాభవన్ లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు స్వామివారి నిత్య కళ్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భీమేశ్వర ఆలయం బద్దిపోచమ్మ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో పట్టణంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది.

# కేంద్రం ప్రభుత్వం నిత్యవసర సరుకులపై సుఖాన్ని తగ్గియ్యాలి

## - తాసిల్దార్ కు వినతిపత్రం - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్

**సూర్య శంకరపట్నం**

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిత్యవసర సరుకులపై సుఖాన్ని వెంటనే తగ్గియ్యాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసన బంద్ సమ్మెలో యా వత్తు భారత్ నుంచి ప్రజలు కార్మికులు కర్షకులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ అన్నారు. దేశంలో నిత్యవసర సరుకులను సుఖాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ జాతీయ జేఏసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మండలాలలో చేపట్టిన గ్రామీణ భారత్ బంద్ విజయవంతం గా ముగిసిందని అశోక్ అన్నారు, శంకరపట్నం మండలంలో సిపిఐ మండల కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పిట్టల సమయ అధ్యక్షతన నిర్వహించిన గ్రామీణ భారత్ బంద్ లో అశోక్ పాల్గొని మాట్లాడారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్, మతతత్వ, వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు నిర్వహించిన బంద్ స్వచ్ఛందంగా ప్రజానీక పాల్గొని విజయవంతం చేశారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలోని ప్రధానమంత్రి బీజేపీ ప్రభుత్వము నిత్యవసర సరుకులైన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఇతర నిత్యవసర సరుకులపై సుఖాన్ని పెంచి సామాన్యులకు బతికే భారంగా తయారు చేస్తుందని ఇప్పటికైనా డీజిల్ పై పెట్రోల్పై గ్యాస్పై పెంచిన సుంకం తో పాటు నిత్యవసర సరుకులపై పెంచిన సుంకాన్ని తగ్గించాలని, దేశంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు 200 రోజులు పని కల్పించి, ఇల్లు లేని, ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలైన కుటుంబాలకు గృహ నిర్మాణం చేపట్టి అందజేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేసి ఉపాధి కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ భారత్ బంద్ డిమాండ్లను తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలకు



తగిన న్యాయం చేయాలని ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరినట్లు అశోక్ తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, సిపిఎం మండల కార్యదర్శి రాజిరెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ డి బాబా, మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ సాయిలు, జిల్లా నాయకురాలు కదిరె కౌసల్య, కత్తెరమల్ల పద్మ మైదం శెట్టి యుగేందర్, సారయ్య జనార్ధన్ పద్మ తో పాటు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, కర్షకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్‌లో సీసీ రోడ్లుకు శంకుస్థాపన

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని మన్నెం పల్లి గ్రామంలో ఈరోజు అభివృద్ధి పనుల్లో భాగంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే గ్రాంట్స్ ద్వారా వివిధ అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా సిసి రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీటీసీ పుప్పాల కనకయ్య, దేవరకొండ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి , కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎల్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తూముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల నాయకులు పొట్ట శ్రీనివాస్ యాదవ్, బోయిని ఎల్లయ్య, జేజల సంపత్, గుంటి శ్రీనివాస్ ,తాళ్లపెల్లి కిరణ్ గౌడ్, పార్నంది మల్లేశం, సుదగొని పరశురాములు గౌడ్ , పార్నంది కిషన్ , గోదార చరణ్, కొయ్యడ సమ్మయ్య గౌడ్, పోతు గంటి శ్రీనివాస్, వేముల అనిల్ , ఎండి జాఫర్ , సుధ గొని శ్రీనివాస్ గౌడ్, బోయిని రాజు, అసొద సురేష్ , పు ట్టల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి ని సన్మానించిన శ్యాంసుందర్ రెడ్డి

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ జీ ని వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల శ్యాం సుందర్ రెడ్డి శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట శీలం సురేందర్ రెడ్డి, జడల శ్రీకాంత్, మందల అనిల్ రెడ్డి లు ఉన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కొత్త సిఐ రవికుమార్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పోలీస్ స్టేషన్ కొత్త సిఐగా వరగంటి రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు పని చేసిన బి రమేష్ బదిలీ పై వెళ్లగా రామగుండం ట్రాఫిక్ సిఐగా పనిచేస్తున్న రవికుమార్ జమ్మికుంట సిఐ గా బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకరించాలని సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు.


**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకో వలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## జాతరలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలి

### - అసిస్టెంట్ కమిషనర్

**సూర్య శంకరపట్నం**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వన దేవతలు సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేసే సౌకర్యాలు ఘనంగా ఉండాలి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ అన్నారు. శంకరపట్నం మండలంలో సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేసే సౌకర్యాలు ఘనంగా ఉండాలి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ అన్నారు. శంకరపట్నం లో తాసిల్దార్ కార్యాలయ సమీప వద్ద తెలంగాణ కుంభమేళ వన దేవతల సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 21 నుంచి 25 వరకు జరగనున్న నేపథ్యంలో శుక్రవారం నాడు అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ ప్రాంగణ పరిసరాలను పరిశీలించి మాట్లాడుతూ జాతరకు మండలాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పట్ల సౌకర్యాలు ఉండాలన్నారు. జాతరను సజావుగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి, స్నానాల గదులు, మరుగుదొడ్లను, విద్యుత్ దీపాలు ,సమస్య రాకుండా చూడాలి. పరిశుభ్రత కార్యక్రమాలు జాతరలో నిరంతరంగా ఉండాలని ఆదేశించారు. దుకాణాల, పార్కింగ్, ఎగ్జిబిషన్, నిర్వాహకుల స్థలాలను కేటాయింపు పక్కాగా ఉండాలని ప్రతి అంశాన్ని ముందు చూపుతో పక్క ప్రణాళికతో చేపడితే ఇబ్బందులు రావాలి పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఈవో మారుతీ రావు, నిర్వాహక కమిటీ సభ్యులు అసిస్టెంట్ కమిషనర్ శాలువాలతో సన్మానించారు జాతర నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో పాలు,పండ్లు పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ కార్పొరేషన్ 18వ డివిజన్ రేకుర్తిలో గల వృద్ధుల ఆశ్రమంలో తల్లిదండ్రుల సమానమైన టువంటి వృద్ధులకు, చిన్నపిల్లల అయినటువంటి వికలాంగులకు వారి ఆరోగ్యం బాగుండాలని సేవా దృక్పథంతో పండ్లు పాలు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు నార్త్ జోన్ అధ్యక్షులు ఆకుల చందు, జిల్లా అధ్యక్షులు అండె ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మొగిలి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎగ్గడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మన్నేశ్యామ్ కుమార్, మిల్కూరి తిరుపతిరెడ్డి, సేవా సభ్యులు వాసాల సురేష్, కలకొండ ప్రభాకర్ రెడ్డి ,వెలిచాల రవీందర్, ఆకుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా ఎండి ఆయాజ్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ గా ఎండి ఆయాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్ అధికారులు సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు జమ్మికుంట పట్టణ అభివృద్ధి పారిశుధ్యం పరిపాలన విషయంలో అందరూ సహకరించాలని కమిషనర్ కోరారు

## మరమగ్గాల కార్మికుల ర్యాలీ

**సూర్య గంగాధర/ కరీంనగర్ ప్రతినిధి**



గంగాధర మండలం గర్షకుర్తిలో మరమగ్గాల కార్మికులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బీటి చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. విజిలెన్స్ అధికారులు మరమగాలను సీజ్ చేసి పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, సంబంధిత జీవోను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, బతుకమ్మ చీరల తయారీ తరహాలో చీరల తయారీకి ప్రభుత్వం అవకాశం కల్పించాలని, పెండింగ్ లో ఉన్న బతుకమ్మ చీరల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో మరమగ్గాల కార్మికులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**సూర్య, వీణవంక**

విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో మునిగాల కొమురయ్య కు చెందిన ఎద్దు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. వెంటనే గమనించిన కొమురయ్య విద్యుత్ ను నిలిపివేసిన ఫలితం లేకుండా పోయింది. దీంతో రూ. 90,000 నష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరాడు.




**NOTICE**

To,
Gampa Srinivas S/o. Linga Murthi,
R/o. H. No.1-5-32/1, Aravindnagar,
Dist. Jagtial-505327.

Dear Sir,

Take notice that my clients (1) Mittapelli Pavan Kumar S/o.Sudharshan, R/o. H. No.5-1-104, Mallial Village and Mandal, Dist.Jagtial-505452, and (2) Pratap Nageshwar Rao S/o. Muralidhar Rao, R/o.H. No.1-3-57, Mallial Proper and Mandal, Dist. Jagtial-505452, and you the addressee constituted Partnership business in the name and style of M/s. SHANMUKHA MEDICAL AGENCIES and got executed Partnership Deed on 25.10.2021 having registered office at Door No.5-4-79, Shutter-1, Gunj Road, Jagtial-505327 and conducted medical business from 25.11.2021 and you the addressee being managing partner of above said firm manage the affairs of business activities till February, 2023 and during said period you the addressee mismanaged the partnership business and also misappropriated income of said partnership firm and you the addressee willfully absented to discharge your legitimate duties and caused loss to the firm and due to your above said acts image of partnership business has been tarnished. That my clients above named made efforts to tress out your abode but where about is not known. My clients also got issued a legal notice dated October, 2023 byRPAD instructing you to resume duty for proper functioning of partnership business, but said postal cover return unserved with endorsement that you the addressee is not available. That as per the Indian Partnership Act, you are liable to present the accounts of business before my clients and to get settle it, due to your unauthorized absence from the business my clients are unable to continue the said partnership business. Therefore, I hereby instruct you the addressee to resume your duty forthwith from the date of publication of this notice, failing which it will be deemed that you the addressee have no interest in said partnership business and your partnership in the said firm will be seized and the partnership deed dated 25.10.2021, become repudiated and thereby no claims will be entertained and my clients are at liberty to continue the above said partnership business.

**S. P. SUBRAMANYAM,** B.COM., B.L.,
ADVOCATE, Cell :9849872621, O/o. H.No.6-3-92, Kalyani Nilayam,Gunj Road, Tower Circle, Jagtial -505327.

# మోడీ ప్రభుత్వ వైఫలాలపై నిరసన ర్యాలీ రాస్తారోకో

**సూర్య- కోరుట్ల**

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ మత విధానాలను ధిక్కరిస్తూ దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ విజయవంతమైన దని ఏఐటి యుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు తెలిపారు. శుక్రవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్లో ఏఐటియుసి ఆధ్వర్యంలో పాల్గొన్న రాములు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను చేయకపోగా భారత్ వెలిగిపోతుందని, ఆశ్చర్యం హాయిగా విశ్వ గురు ఆత్మనిర్భన్ భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమీ వరగలేదన్నారు .ప్రతి ఏటా కోట్ల ఉద్యోగాల హామీ నీట మూటా గా మిగిలిపోయింది అన్నారు.శ్రామికుల వేతనాలు 20 శాతం తగ్గిపోయిందని అదేవి ధంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మతత్వ విధానాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కార్పొట్ల పరం చేస్తుందన్నారు. స్వతంత్రంలో ముందు బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను బిజెపి నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. ప్రతి కార్మికునికి నెల 26000 వేతనం కనీస పెన్షన్ 10000 కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈఎస్ఐ పిఎఫ్ భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వరంగ సంస్థలైన అంగన్వాడీ ఆశ హమాలి మధ్యాహ్నం భోజనం వర్కర్స్ ను కార్మికుల గుర్తించాలని కోరారు .ఈ సమావేశంలో రాజ్ కుమార్ ,నవీన్ ,సాయిలు, నరసింహులు, గంగారం, సుగుణ ,రమేష్, గంగు, కొంక భాగ్య, పద్మ, హైమది బేగం, హనుమంతు, చిన్నవేణి దశరథం ,సిపిఐ నేతలుచెన్న విశ్వనాథం ,ఎన్నం రాదా ,అందే వంశీకృష్ణ ,మున్సిపల్ వర్కర్స్ మరియు మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ చట్టాలు, సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పోలీస్ చట్టాలు, సైబర్ నేరాలు సామాజిక అంశాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే విధంగా పోలీస్ కళాబృందం మరింత చురుకుగా పనిచేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కళాబృందం సభ్యులకు నూతనంగా రూపొందించిన డ్రెస్‌లను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో టెక్నాలజీ పెరుగుదలతో పాటు సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుతుందని, సైబర్ నేరాలు నివారణ గురించి ప్రజలకు అవగాహన పరచాలని అదేవిధంగా పోలీస్ చట్టాలు, సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత, మూఢనమ్మకాలు నివారణ, డయల్ 100యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించే విధంగా పనిచేయాలని కళ బృంద%శీ% సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు , ఆర్.ఐలు జానీ మియా, రామకృష్ణ ,పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు

# జగిత్యాలలో అరుదైన శస్త్రచికిత్స

**– మహిళ కడుపులో 7 కిలోల కణతి తొలగింపు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని జంబిగద్దే సమీపంలో గల శ్రీకర ఆసుపత్రిలో శుక్రవారం అరుదైన శస్త్ర చికిత్స చేసి 7 కిలోల కణతిని తొలగించారు. ఆదిలాబాద్ జిల్లా జన్నారంకు చెందిన 50 సంవత్సరాల ఓ మహిళ కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరగా అన్ని పరీక్షలు నిర్వహించి కడుపులో కణతి ఉందని నిర్ధారించి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ చౌటపల్లి శ్రీకాంత్, డాక్టర్ నాగరాణిలు కడుపులో ఉన్న ఏడు కిలోల కణతిని శస్త్ర చికిత్స చేసి తొలగించారు. ఇంత పెద్ద ఆపరేషన్ నిర్వహించి మహిళను ప్రాణాపాయం నుండి కాపాడిన డాక్టర్లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా ఆదరణ చూడలేకనే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల కేంద్రంలోని శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఇటీవల స్థానిక ఎంపీటీసీ బషీర్ చేసిన ఆరోపణలపై మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి స్పందిస్తూ ఎలాంటి అవినీతి చేయలేదని నేను చేసిన గ్రామ అభివృద్ధిని ,నాపై ఉన్న ప్రజా ఆ ధారణ చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కనీస గ్రామ సభలకు కూడా హాజరు కానీ వారు, ఏనాడు గ్రామానికి కనీస నిధులు తేలేని వ్యక్తులు, గ్రామాభివృద్ధినీ పట్టించుకోని వారు ఈరోజు నా మీద తప్పుడు ఆరోపణ చేయడం సరికాదు ఇప్పటికైనా నామీద చేసినటువంటి తప్పుడు ఆరోపణలు రుజువు చేస్తే నేను ఏ శిక్ష కైనా రెడీ గా ఉన్నాను అని అన్నారు.

# రాఘవపట్నంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుని విగ్రహ ప్రతిష్ట

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రాఘవపట్నము లో శుక్రవారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బుర్ర లక్ష్మీరాజం గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు. గ్రామానికి చెందిన బుర్ర నర్సింగం గౌడ్ – బుచ్చవ్వ చిన్న కుమారుడైన లక్ష్మి రాజం గౌడ్ 09-02-1943 వ సంవత్సరంలో జన్మించాడు. లక్ష్మిరాజం గౌడ్ చిన్నతనం నుంచి చదువుపై ఎంతో ఆసక్తి కనబరుస్తూ వృత్తి రీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా మహోన్నతుడు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టు చిన్నతనం నుంచి అసాధారణ ప్ర్ష పాటవాలను ప్రదర్శించిన బుర్ర లక్ష్మీరాజం గౌడ్ ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారు. ఎందరో విద్యార్థులకు గురువుగా ఉపాధ్యాయవృత్తికే ఆదర్శంగా నిలిచిన ఆయన సాధారణ కుటుంబంలో జన్మించారు. విద్యార్థికి, ఉపాధ్యాయుడికీ మధ్య సంబంధం ఎలా ఉండాలో విడమరిచి చెప్పేవరు. ఉపాధ్యాయవృత్తికే ఆదర్శంగా నిలిచిన బుర్ర లక్ష్మిరాజం గౌడ్. ఆయన రఘువపట్నం గ్రామానికి చెందిన వారు కావడం రాఘవపట్నం గ్రామ ప్రజలందరికీ గర్వకారణం. ఆయన కొన్ని దశాబ్దాల పాటు ఉపాధ్యా వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారు. ఎదుటివారికి బోధించటం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని మనసా వాచా నమ్మిన వ్యక్తి లక్ష్మీరాజం గౌడ్. కష్టమైన అంశాన్ని కూడా తన పాఠశాలలోని విద్యార్థులకు , తన సొంత గ్రామమైన రాఘవపట్నంలోని విద్యార్థులకు , గ్రామ ప్రజలకు అతి సులభంగా అర్థమయ్యే విధంగా జీవితంలో మంచి నడవడికను ఏర్పరచుకొని ఎలా ఎదగాలి , ప్రజలకు తమకు తోచినంత సహాయ సహకారాలు అందించాలని బోధించేవారాయన. గ్రామంలోని ప్రతి ఆలయ పూజా కార్యక్రమంలో చురుకుగా ముందుండి పాల్గొనేవారు. పాఠశాలలో సలహాదారునిగా, గ్రామపంచాయతీలో కో-ఆప్షన్ మెంబర్ గా సేవలు పలు సూచనలు అందించారు. ఉపాధ్యాయుడి బాధ్యత ఎప్పుడూ గురుతరమైనదే. అలాంటి బోధనావృత్తికి తలమానికంగా నిలిచిన బుర్ర లక్ష్మీరాజం గౌడ్ 22-08-2020 మరణించారు. తన విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న గ్రామ పెద్దలు తను మరణించాడు అన్న విషయం ఇప్పటికీ నమ్మలేకపోతున్నామని మాలోనే ఒకరిగా కలిసిమెలిసి ఉంటూ తను చెప్పినటువంటి మంచి మాటలు గుర్తొస్తున్నాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఐ దామోదర్ రెడ్డి ఎస్సై అబ్దుల్ రహీం ల ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య మల్యాల**



ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ దామోదర్ రెడ్డి ఎస్సై అబ్దుల్ రహీం లను మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ మల్యాల మాజీ ఉపసర్పంచ్ పోతురాజు శ్రీనివాస్ బి ఆర్ఎస్ నాయకులు మల్యాల గణేష్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి బోడకుంట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్య జగిత్యాల

# భక్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దానం

**మేడిపల్లి/బీమారం**



మండల కేంద్రానికి చెందిన తిపిరి నీలిమ అనారోగ్యం తో జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరగా నీలిమకు రక్తం తక్కువ ఉన్నందున డాక్టర్ ల సూచన మేరకు అర్జంటుగా నీలిమ కు రక్తం అవసరం కావటంతో అట్టి విషయాన్ని తెలుసుకొన్న భక్కూరి ఫౌండేషన్ అధినేత నరేష్ పేషెంట్ కు అవసరమైన రక్తాన్ని రాజశేఖర్ తో ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయించాడు.ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది రక్తదానం చేసిన రాజశేఖర్ ను, బక్కూరీ అధినేత నరేష్ ను అభినందించారు.రోగి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు

# ఎమ్మెల్సీని కలిసిన జగిత్యాల డీఎస్పీ

**సూర్య జగిత్యాల టౌన్**



ఇటీవల నిర్వహించిన బదిలీల్లో భాగంగా జగిత్యాల డీఎస్పీ గా నియమితులైన రఘు చందర్ శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి నీ హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆయనకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల బదిలీల్లో భాగంగా ఆయన డిఎస్పీగా నియమితులైన విషయం తెలిసిందే.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని మార్కండేయ దేవాలయ సమీపంలో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ తో జగన్ అనే వ్యక్తికి చెందిన ఇల్లు దగ్ధం అయ్యింది. ప్రమాదం జరిగి నప్పుడు ఇంట్లో ఎవరూ లేకపోవ డంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో రూ 2లక్షల ఆస్తి నష్టం జరిగిందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# ఒత్తిళ్లకు గురికాకుండా పరీక్షలు రాయాలి

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కట్లకుంట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం రోజు పదవ తరగతి విద్యార్థులకు డి ఎం హెచ్ ఓ,మేడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ల ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, తీసుకోవలసిన పోషకాహారం గురించి,విరామం ఇస్తు ఒత్తిళ్లకు గురికాకుం డా ఏవిధంగా చదివితే ఎక్కువ మార్కులు సాధించవచ్చు అనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్ లు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు హన్మాన్,ఉపాధ్యాయులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దేవానంద్, పీ హెచ్ ఎన్ భారత లక్ష్మి,సూపర్ వైజర్ విజయ,ఏ ఎన్ ఎం యేసు మని,హెచ్ ఏ తిరుపతి రెడ్డి,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఎంపిడివో

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను జగిత్యాలలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈసీ మనోజ్,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,టి ఎ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి

**- ఎమ్మెల్యే సహకారంతో బోర్ వెల్ - చకా చకా పనులు చేసిన నిర్వాహకులు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని హనుమంతుని పేట గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో సమ్మక్క సారలమ్మలను దర్శించుకొనే నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించారు . ఆలయ ప్రాంగణంలో దుకాణాల సముదాయాలతో పాటు మంచినీటి వసతులు ఏర్పాటు చేశారు. భక్తుల స్నానాల కోసం కెనాల్ నుండి నీటి తో పాటు బోర్వెల్ లు ఏర్పాటు చేశారు . ఆలయ కమిటీ చైర్మన్ పోలసాని సుధాకర్ రావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పర్యవేక్షణలో పూర్తి ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణ లో ట్రాక్టర్ సహాయంతో చదును చేసి రోడ్ల వెంట మట్టి పోయించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రాత్రి సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రహదారి వెంట, ఆలయ ప్రాంగణంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. జాతర సమయంలో అత్యవసర సమయంలో వైద్య శిబిరం కోసం కూడా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ శాఖ కూడా సమాచారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు



**మూడు వైపుల దారులు...**

జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా రహదారి లో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి చదును చేశారు. గౌరెడ్డి పేట, ముత్తారం మీదుగా కెనాల్ వెంట ఒక దారి, కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి, రాంపల్లి మీదుగా ఒక మార్గం , పెద్దపల్లి నుండి 5 కి. మీ దూరంలో హనుమంతుపేట మీదుగా ఒక మార్గం నుండి రావచ్చు.

**లక్ష మంది భక్తులు దర్శించుకునే అవకాశం....**

ప్రతి ఏటా లక్షమంది భక్తుల వరకు సమ్మక్క సారలమ్మను దర్శించుకుంటారని నిర్వాహకులు తెలిపారు. మండలంలోని పెద్ద జాతరగా పేరు ప్రఖ్యాతులు గాంచింది.

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం....**

**- పోలసాని సుధాకర్ రావు**

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ మరమ్మతులు, త్రాగునీరు, భక్తుల దర్శనం కోసం



క్యూ లైన్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 21 న సారలమ్మ గద్దెకు రావటం, 22న సమ్మక్క గద్దెకు రావడం, 23 అమ్మవార్లను దర్శించుకోవడం, 24 రోజున సమ్మక్క సారలమ్మ వన ప్రవేశం చేయనున్నట్లు తెలిపారు.

**ఎమ్మెల్యే సహకారంతో బోర్వెల్.....**

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ఆలయ ఆవరణలో మంచినీటి కోసం శుక్రవారం బోర్వెల్ వేయించారు. ఈ కార్యక్రమంలో గౌ రెడ్డి పేట సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ , సబ్యులు రంగు యుగంధర్, బయ్యపు కొమురయ్య , దామ కనకయ్య, గుజ్జుల గోవిందు, బండి సతీష్, సురభి రవిందర్ రావు , నూనె మల్లయ్య , కనికి రెడ్డి తిరుపతి, మొండెద్దుల పాపయ్య , గుర్రాల సతీష్, కందుల శ్రీనివాస్ , కంది చంద్రయ్య , వేల్పూరి సంపత్ రావు , తిరుపతి రావు, కారుపక చెంద్రయ్య, గుర్రాల వాసు, నూనె భూమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.




## ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రశాంతం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాలో 58 కేంద్రాలలో ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన తెలిపారు. ఈ ఏడాది నుండి ఇంటర్మీడియట్ స్థాయిలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ లో ప్రాక్టికల్స్ పరీక్ష విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ప్రాక్టికల్స్ కు 20 మార్కులు జనరల్ విద్యార్థులకి,10 మార్కులు వొకేషనల్ విద్యార్థులకు ఉంటాయి అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో శుక్రవారం జరిగిన ఈ పరీక్షల్లో 5213 విద్యార్థులకు గాను 4890 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

## రామగిరి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని గోకుల్ నగర్ కు చెందిన గంగినేని రాజక్క గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని రామగిరి సేవా సమితి ముఖ్యులు, మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి దృష్టికి తీసుకురాగా రామగిరి సేవా సమితి సభ్యుల సహకారంతో వారికి 5000 రూపాయలు మరియు 25 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. రామగిరి సేవా సమితి పేదలకు, అనారోగ్యంతో బాధపడే వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విషయం తెలిసిన వెంటనే స్పందించిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకునే వారు మమ్మల్ని సంప్రదించాలని మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి సేవా సమితి సభ్యులు ఒరే సదయ్య, కొయ్యడ పరశురామ్, మేకల మారుతి, కొప్పుల సునీల్, శీలం రాజు కుమార్, కొయ్యడ కిరణ్, గోనె రాము, కొట్టే స్వామి, ఉప్పరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ లో కొత్త గనులకు పూర్తి సహకారం

**- కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి శ్రీ అమ్రిత్ లాల్ మీనా**
**- బొగ్గు ఉత్పత్తి, రవాణాలో సింగరేణి పనితీరు భేష్**
**- సింగరేణి పనితీరుపై సింగరేణి భవన్ లో ఉన్నతస్థాయి సమీక్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని, సంస్థ అభివృద్ధి కోసం చేపట్టనున్న గనులకు పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా హామీ ఇచ్చారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందుండటంపై ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ ఛైర్మన్ మరియు ఎండి ఎన్.బలరాం మరియు ఇతర డైరెక్టర్లతో కంపెనీ ప్రగతిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సింగరేణి ప్రస్తుత పనితీరు భవిష్యత్తు ప్రణాళికలపై ఛైర్మన్ ఎన్.బలరామ్ వివరించారు. సింగరేణి ప్రాంతంలోని మూడు బొగ్గు బ్లాకుల కేటాయింపు పద్ధతిలో సింగరేణి సంస్థకే కేటాయించేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే రానున్న కాలంలో చేపట్టనున్న కొత్త గనులకు త్వరితగతిన అనుమతులు లభించేలా చూడాలన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ శాఖ కార్యదర్శి స్పందిస్తూ నిబంధనలకు లోబడి సింగరేణికి మేలు కలిగే విధంగా తగిన సహకారాన్ని అందిస్తామని సింగరేణి భవిష్యత్తుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన హామీ ఇచ్చారు. అలాగే సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సోలార్, థర్మల్ ప్రాజెక్టుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సోలార్ రంగంలో చేపట్టే ప్రాజెక్టుల పై కూలంకషంగా తెలుసుకున్నారు. సింగరేణి చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలైన థర్మల్, సోలార్, జియో థర్మల్, ఓబీ నుంచి ఇసుక ఉత్పత్తి, కమర్షియల్ ఇసుక తయారీ తదితర ప్రాజెక్టులపై అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేందర్ బ్రార్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈఅండ్ఎం), ఎన్.వి.కె. శ్రీనివాస్ (ఆపరేషన్స్ మరియు పర్సనల్), జి వెంకటేశ్వర్ రెడ్డి ( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) జె.ఆల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ ఎం.సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో భేటీ :-**

హైదరాబాద్ సింగరేణి భవన్ లో సమీక్ష సమావేశం అనంతరం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఆయన వెంట సింగరేణి సీఎండీ ఎన్.బలరాం కూడా ఉన్నారు.

## పెద్దపల్లి ఎంపీడీవోగా శ్రీనివాస్ బాధ్యతలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి ఎంపీడీవొగా గుణ్ణాల శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించిన ఎం రాజు ములుగు జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో సిద్దిపేట నుండి శ్రీనివాస్ పెద్దపెల్లి కి బదిలీ అయి వచ్చారు.

## 'ఖని' నూతన ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన రమేష్

**- గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా నియంత్రిస్తాం**

**- ఏసిపి మడత రమేష్**

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి పోలీస్ సబ్ డివిజన్ నూతన ఏసిపి గా మడత రమేష్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈనెల 14న రాష్ట్రవ్యాప్తంగా భారీగా డిఎస్పీల బదిలీ కాగా ఇక్కడ ఏసీపీగా ఉన్న తుల శ్రీనివాస్ రావు ను డిజిపి కార్యాలయానికి రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయగా, వెయిటింగ్ లో ఉన్న రమేష్ ను గోదావరిఖని ఏసిపి గా బదిలీ అనే విషయం విధితమే. ఈ మేరకు ఆయన 'సూర్య' తో మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కాస్త కఠినంగా వ్యవహరించడంతోపాటు, గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా నియంత్రిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత ఎట్టి పరిస్థితుల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని, గంజాయి రవాణా చేసే వారిపై అవసరమైతే రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పీడీ ఉత్తర్వులు జారీ చేస్తామని హెచ్చరించారు. ర్యాగింగ్ చేయడం నేరం అనే విషయాన్ని విద్యార్థులు గమనించాలని, అనవసరంగా విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఏసిపి కోరారు. ప్రజలకు పూర్తిస్థాయిలో పోలీస్ సేవలు అందించడంతోపాటు, నిత్యం పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలకు చట్ట పరిధిలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థినిల పై ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, తప్పు చేసిన వారు ఎవరైనా, ఎంతటి వారైనా చట్ట పరిధిలో శిక్షి తప్పదని ఏసిపి రమేష్ హెచ్చరించారు.

## మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా సిహెచ్.శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా 74 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా ఇక్కడ కమిషనర్ గా ఉన్న సిహెచ్.నాగేశ్వర్ ను జి జిహెచ్ఎంసికి బదిలీ కాగా, రంగారెడ్డి జిల్లాలోని తుర్కయాంజాల్ మున్సిపల్ కమిషనర్ గా ఉన్న శ్రీకాంత్ రామగుండంకు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ శ్రీకాంత్ ను నగరపాలక సంస్థ అధికారులు, పలువురు కార్పొరేటర్లు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇక్కడి గోదావరి నది ఒడ్డున జరగబోయే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లు కమిషనర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**-మంథని ఆర్డీవో హనుమానాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామంలో ఈ నెల 22 నుంచి జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. గుండారం గ్రామంలో జాతర ఏర్పాట్లపై అధికారులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ ఎండీ ఆరిఫుద్దీన్, ఎంపిడిఓ దేవరకొండ ఉమేష్, జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్, తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు మరియు సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజలకు రైతులకు కార్మికులకు ఎలాంటి మేలు చేయలేదు

**- ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్**

**సూర్య మల్యాల**



కేంద్ర ప్రభుత్వం ప్రజలకు రైతులకు కార్మికులకు ఎలాంటి మేలు చేయలేదని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్అన్నారు దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు కేంద్ర బీజేపీ పాలకులు అమలు చేస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని దానిలో భాగంగా శుక్రవారంఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గడిచిన పదేళ్ల కాలంలో దేశంలోని ప్రజలకు రైతులకు కార్మికులకు ఎలాంటి మేలు చేయలేదు కేవలం పెట్టుబడిదారీ కనసన్నల్లోనే బిజెపి మోడీ ప్రభుత్వం నడుస్తుందని బ్రిటీష్ కాలంలో పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి పెట్టుబడిదారులకై కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారు ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లపరం చేస్తున్నదని వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలు తెగ నమ్ముతున్నది కనీస వేతనాలు జీవోలు ఏం లేవని ఎనిమిది గంటల పనికి బదులుగా 12 గంటలు పెంచి సాధారణ సెలవులు కూడా ఇవ్వడం లేదన్నారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం కింద 26,000 ఇవ్వాలని ఈపీఎఫ్వో బోర్డు నుండి కనీస పింఛను పదివేలకు పెంచాలి కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులకు విడతలవారీగా పర్మినెంట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ లో పైన జీఎస్టీ తగ్గించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇవ్వాలని అన్నారు రైతు కార్మిక ప్రజల సమస్యలు పరిష్కరించాలని అధికార బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పేద వాళ్లకు విద్య వైద్యం కూడు గుడ్డ అందించాలని భారీ పరిశ్రమలు స్థాపించి పేదవాళ్లకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సిపెగడపల్లి మండల కన్వీనర్ రాచర్ల సురేష్ మండల నాయకులు ఉప్పులంచ రాము, విలాసాగరపు రమేష్,వడ్లూరి రాజయ్య,మ్యాక చంద్రయ్య, బోగ అంజయ్య, మల్లారపు అంజయ్య, బొమ్మన నర్సయ్య, బొమ్మన చంద్రయ్య, సిపెల్లి లింగయ్య, బొమ్మనశంకర్, కొత్తూరి చందు, కొత్తూరి లచ్చయ్య, ఎండి గఫూర్ తదితరులు పాల్గొన్నారు

## మోడీకార్మికుల పక్షమా?...కార్పొరేట్ల పక్షమా ?

**- కార్మిక సంఘాల నాయకులు**

**సూర్య తిమ్మాపూర్**



కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ శుక్రవారం దేశం వ్యాప్త బంద్ లో భాగంగా తిమ్మాపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, సీపీఎం, సీపీఐ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా ఉద్దేశించి సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి సుంకరి సంపత్, సిపిఐ మాజీజిల్లా కార్యదర్శి కేదారి లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ విధానాలను అమలు చేస్తూ కార్మికులను కర్షకులను తీవ్ర నష్టం చేస్తుంది అన్నారు. రైతాంగం ఢిల్లీ సరిహద్దుల్లో గత మూడు రోజులుగా ఆందోళన చేస్తుంటే దానిని పరిష్కరించాల్సింది పోయి ముల్లకంచెలతో లాటి చార్జీలతో నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. ఇది మోడీ నిరంకుశత్వం అని అన్నారు . అదేవిధంగా నాలుగు కార్మిక లేబర్ కోట్లను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, డైలీ వైస్ కూలి రోజుకు 600 చొప్పున అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని స్కీం వర్కర్లందరి పర్మినెంట్ చేయాలని తరితర డిమాండ్లతో నిరసన తెలియజేయడం జరిగింది.. ఈ సమ్మె తోనైనా కేంద్ర ప్రభుత్వానికి కనిపెట్టు కలిగి ఈ సమస్యలు పరిష్కరించి ఈ బడ్జెట్లో కార్మిక రంగాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శంకర్ ఆశా వర్కర్ యూనియన్ తిమ్మాపూర్ మండల అధ్యక్షురాలు నాయిని రజిత, కార్యదర్శి బొర్రా అనిత అంగన్వాడి యూనియన్ కార్యదర్శి రజిత సిపిఐ మండల కార్యదర్శి బోయిన తిరుపతి ,నాయకులు పిట్టల శ్రీనివాస్ మతంగి రాజయ్య ఆశ యూనియన్ నయకురాళ్లు ఏకుక విజయ లక్ష్మి, కిన్నెర జ్యోతి, నాయిని రజిత,కవ్వంపల్లి స్వప్న, బొజ్జ నిర్మల, అలువల స్వరూప, ఎర్రల సుజాత ,బూడిద రజత, ఆడిచెర్ల రజిత, తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు ఆత్మీయతను పంచాలి

**- ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



సమాజంలో విధి వంచితం వల్ల అనాధలుగా మారిన పిల్లలను చిన్నచూపు చూడకుండా వారికి ఆత్మీయతను పంచాలని హుజురా బాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో బాలవికాస, మహిళ వికాస స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అనాధ పిల్లల జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నిరాదరణకు గురైన అనాధల పట్ల శ్రద్ధ వహిస్తున్న సంస్థ అభినందనీయమని అన్నారు. ఈ రోజుల్లో అందరూ ఉన్నప్పటికీ ఎవరూ లేనట్లుగా మనుషులు ప్రవర్తిస్తున్నారని, అలాంటి తరుణంలో అనాధలకు సేవనందించడానికి ముందుకు రావడం ప్రశంసనీయమని అన్నారు. వారి విద్యా అభివృద్ధి కోసం తన వంతు సహాయకంగా 25 వేల రూపాయలను విరాళంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లత, కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కళారవలి, అసోసియేషన్ అధ్యక్షులు విష్ణుదాస్ గోపాల్ రావు, బాలవికాస సిబ్బంది జ్యోతి, సరళ, అమూల్య, సంఘ సభ్యులు, పలువురు అనాధ బాలలు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా మేనేజర లత టీవీ, రంగస్థలం కళాకారుడు విష్ణు దాస్ గోపాల్ రావులు పాడిన పాటలు ఆహుతులను అలరించాయి.

# అసెంబ్లీలో కులగణన తీర్మానం హర్షణీయం

**-టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.**

**సూర్య జగిత్యాల టౌన్**

అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ కుల గణన చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ కులగణన తీర్మానంను ప్రవేశ పెట్టడం పట్ల టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తమ సంఘం తరపున హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం జగిత్యాల బీసీ సంఘ కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశం జరిపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ,ప్రభుత్వంకు, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మద్దతు తెలపడం పట్ల ఆయా పార్టీల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎవరి కుల దామాషా ప్రకారం వారు హక్కులు పొందడమే ప్రజాస్వామిక సామాజిక న్యాయం అని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనను గుర్తుచేశారు.90 ఏళ్ళ నాటి డేటా ఆధారంగానే కొనసాగుతున్న రిజర్వేషన్లు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయముగా వెనుక బడిన వర్గాలు నష్టపోతున్నాయన్నారు. కామారెడ్డి లో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు.ఈ క్రమంలోనే బీహార్ తరహాలో సమగ్ర కులగణన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.బీహార్ రాష్ట్ర



ప్రభుత్వం సంక్షేమ పథకాలు శాస్త్రీయ పద్దతిలో ,అర్హత కలిగిన వారికే అందాలనే ఉద్దేశ్యం తో కులాల వారిగా జన గణన ప్రారంభించారన్నారు .కులగణన తోనే బీసీల అసలు జనాభా తెలుస్తుందని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,ఆకునూరి శంకరయ్య,జిల్లా అధ్యక్షుడు కె.లక్ష్మణ్,కార్యదర్శి శివ ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షుడు వెలుముల ప్రకాశ్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోహర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి జారీ పడి గీత కార్మికునికి గాయాలు

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని రంగమ్మపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బాలసాని శ్రీనివాస్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి జారీ పడి తీవ్ర గాయాల పాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.... రంగమ్మపల్లి గ్రామానికి చెందిన బాలసాని శ్రీనివాస్ అనే గీత కార్మికుడు పెద్దంపల్లి తాటి వనంలో తాటి చెట్లు ఎక్కి జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారి కుల వృత్తిలో భాగంగా ఎప్పటిలాగే తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ మోకు జారీ తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు గమనించి హుటాహుటిన జమ్మికుంటలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా కుడి కాలు విరిగినట్లు తెలిపి మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని తోటి గీత కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## రుద్రంగి ఎంపీడీఓగా ఎం. నటరాజ్ బాధ్యతలు స్వీకరణ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల ఎంపీడీఓగా ఎం. నటరాజ్ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీఓ మాలోత్ శంకర్ జగిత్యాల జిల్లాకు బదిలీ కాగా నిజామాబాద్ జిల్లాలో ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ఎం.నటరాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపీడీఓను వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎం.నటరాజ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన

**- ఏవో శ్రీనివాస్**

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామ రైతు వేదిక లో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ఆర్ శ్రీనివాస్ సస్యరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఆయన మాట్లాడుతూ వరి మోగి పురుగు ఉధృతి నివారణకు క్లోరంట్ర నిలిప్రోల్ 500 గ్రాములు రెండు ఎకరాలకు, అగ్గి తెగులు నివారణకు ఐసోప్రో దెయోలిన్ 250 ఎం ఎల్, ఎకరాకి పాము పొడి తెగులు, నివారణకు హెక్సా కోనోజల్ 500 ఎం ఎల్, పిచికారి చేసుకోవాలి తెలిపారు. అలాగే వారికి 20.20.0.13. కాంప్లెక్స్ ఎరువు చల్లుకోవడం వలన వే తెగులు సోకే అవకాశం ఉంటుందని, రైతులు యూరియా 25 కిలోలు , పోటాస్ 25 కేజీలు, చివరి దశలో చల్లుకోవాలని రైతులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు ఎస్ సునంద, పి రాజ్ కుమార్లు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు,

## అంగరంగ వైభవంగా శ్రీ శివాలయ ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని శ్రీ మహాగణపతి పార్వతి దేవి సమేత మహాలింగేశ్వర స్వామి ఆలయం లో శివపార్వతుల శిఖర ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళ వాయిద్యాలతో గోపూజ రథయాత్ర గ్రామ పర్యటక శోభ యాత్ర లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాల బాలకిషన్ రావు, శివాలయం అర్చకులు ఏలబాక రాజగోపాల శర్మ, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## జూపాక సమ్మక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం జూపాక గ్రామ సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మక్క జాతర పనుల ప్రగతిని ఆయన చైర్మన్ ను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## - శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..

## - గంగాధరలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు సీఎంకు వినతిపత్రం..

**సూర్య బోయినపల్లి 01**

చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇష్ట దైవంగా కొలిచే కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం, నల్లగొండ నరసిం హస్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ గత ఏడాది కొండగట్టు దేవస్థా న్ని దర్శించినప్పుడు 100 కోట్లు ప్రకటించి, ఒక్క పైసా కేటాయించలేదని పేర్కొన్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానానికి, నల్లగొండ నరసింహ స్వామి దేవాలయానికి నిధులు కేటాయించాలని కోరారు. చొప్పదండి నియోజకవర్గం ప్రజల చిరకాల వాంఛ లెదర్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మిట్ట ప్రాంతమైన చొప్పదండి నియోజకవర్గంలో



కాళేశ్వరం ప్రాజెక్టు, ఎల్లంపల్లి పైప్ లైన్, ఎస్సారె-స్పీ కెనాల్ నియోజకవర్గ రైతులు తమ విలువైన భూములను కోల్పోయారని, వరద కాలువ పై తూములు ఏర్పాటు చేసి నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు. గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ ఎడమ కుడి కాలువ కు సంబంధించిన 90% పనులు 2014లోనే పూర్తయినాయని, 10లో అధికారంలో ఉన్న గత ప్రభుత్వం 10% పనులను కూడా పూర్తి చేయలేదని, ఎడమ కుడి కాలువ పనుల పూర్తి చేసి సాగునీరు అందించాలని కోరారు. కొడిమ్యాల మండలం పోతారం చెరువు కట్ట ఎత్తును పెంచాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ వంటి మిడ్ మానేరు సమస్యల గురించి గతంలోని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విన్నారని, ప్రభుత్వం వెంటనే మిడ్ మానేరు సమస్యలను పరిష్కరించాలని కోరారు. చొప్పదండి నియోజక వర్గానికి కేంద్రంగా ఉన్న గంగాధరలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే పేద మధ్యతరగతి విద్యార్థులకు, బాలికలకు సౌకర్యంగా ఉంటుందని, గంగాధర లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. గత ఏడాది వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు చొప్పదండి నియోజకవర్గం లో ని రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటిని మరమ్మత్తు చేయించాలని కోరారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డిని అయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.




## రాజన్న సేవలో మండలి డిప్యూటీ చైర్మన్

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివా రిని రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ సతీ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మండలి డిప్యూటీ చైర్మన్ దంపతులకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి పర్యవేక్షకులు తిరుపతి రావు, లడ్డు ప్రసాదం అందజేశారు. ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనను భారాస సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి కలిసి సత్కరించారు.

## మండలంలో ఆటో కార్మికుల నిరసన బంద్ విజయవంతం

**సూర్య బోయినపల్లి**



మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆటో యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికులకు ఎలాంటి ఉపాధి లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్ కు పిలుపునిచారు . బోయినపల్లి మండల కేంద్రంలో ఆటోల ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఆటో యూనియన్ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహాలక్ష్మి పథకం చేపట్టారని దీంతో ఆటో కార్మికులకు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. జీవనాధారమైన ఆటోలు నడవకపో వడంతో కుటుంబాన్ని పోషణ భారం అవ్వడంతో రోడ్డున పడే పరిస్థితి నెలకొందని అవేదన వ్యక్తం చేశారు. గతంలో డీజిల్ కి పోను 500 నుండి 1000 రూపాయల వరకు వచ్చేవని ఇప్పుడు కనీసం డీజిల్ కి కూడా రాక కూరగాయలు కూడా కొనలేని పరిస్థితి లో ఆటో కార్మికులు ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచించి ఆటో కార్మికుల కష్టాలు తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రోడ్డెక్కిన కార్మికులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతమైంది కార్మికులంతా రోడ్డు పైకి వచ్చి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. కార్మిక, రైతు,ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని కార్మిక సంఘాలు రోడ్డెక్కి నిరసనలు వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మికులంతా సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి భారీ ర్యాలీగా అంబేద్కర్ గాంధీ చౌక్ మీదుగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ, కార్మిక, రైతాంగ,ప్రజా సమస్యల పరిష్కారానికై చేపట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె,గ్రామీణ బంద్ లో పట్టణంలోని అన్ని రంగాల కార్మికులు,రైతులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ సమ్మెకు సిపిఐ,సిపిఎం, కాంగ్రెస్,టిడిపి,బిఆర్ఎస్ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు,సిపిఐ నాయకులు గుంటి వేణు,కడారి రాములు, సిఐటియు నాయకులు మూశం రమేష్,కోడం రమణ,సోమిశెట్టి దశరథం లు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోర్ చట్టాలను ఉపసంహరించుకోవాలని, ఆదాని అంబానీలకు వుడిగం చేసే చట్టాలు వద్దని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను కూడా మోడీ సర్కారు తుంగలో తొక్కుతోందని, కార్మికులకు కనీస వేతనం అమలయ్యేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో దొమ్మటి నరసయ్య,లక్ష్మారెడ్డి, పందిళ్ల లింగం, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపాలి

### - బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య తంగళ్లపల్లి**



ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపేంతవరకు రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాడుతుందని మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. తంగళ్ళపల్లి మండల ఆటో కార్మికులు తమకు ఉపాధి మార్గాన్ని చూపించాలని తంగళ్ళపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నాకు దిగారు. ఆటో కార్మికులు రోడ్డుపై బైఠాయించి ధర్నా,రాస్తారోకో చేపట్టారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల పూర్తిస్థాయిలో ఉపాధి కోల్పోతున్నామని, మాకు కూడా ప్రత్యామ్యామ మార్గాన్ని చూపించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు చేస్తున్న ధర్నాకు మాజీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,ఆటో యూనియన్ గౌర అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్ సంఘీభావం తెలిపారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ ఉపాధి కోల్పోతున్న ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆటో కార్మికునికి ప్రతినెల 12 వేల రూపాయల వేతనం చెల్లించాలని,ఆటోలను కూడా ప్రభుత్వమే అద్దెకు తీసుకొని నడిపించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని వారు అన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

### - సీఐ కిరణ్ కుమార్

**సూర్య రుద్రంగి**



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళను 18 సంవత్సరాలు నిండిన డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి సీఐ కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైవింగ్ లైసెన్స్ మేళకు సీఐ కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు డ్రైవింగ్ లైసెన్స్ మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. రహదారి భద్రత గురించి అవగాహన లేకుండా వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపి ప్రమాదానికి గురైతే ఇన్సురెన్స్ వర్తించే అవకాశం ఉండదన్నారు. వాహనదారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రుద్రంగి మండల లో నేడు 50 మందికి స్లాట్లు బుక్ చేసుకున్న వారికి లైట్స్ ఇప్పించడం జరుగుతుందన్నారు. దశలవారీగా దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఈ లైసెన్స్ మేళా ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిలతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



కలెక్టర్ అనురాగ్ జయంతిని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా నియామకమైన లావణ్య శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఛాంబర్లో కలెక్టర్ అనురాగ్ జయంతి ని కమిషనర్ కలిసి పుష్పగుచ్చం అందజేశారు. లావణ్య హైదరాబాద్ జీహెచ్ఎంసీ(అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్) నుంచి సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా రాగా, ఇక్కడి కమిషనర్ ఆయాజ్ జమ్మికుంటకు వెళ్ళిన విషయం తెలిసిందే.

## కుల బహిష్కరణ చట్ట రీత్యా నేరము

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ కులసంఘ సభ్యులతో డీఎస్పీ ఉదయ్ కుమార్ శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఏ కులములోనైన ఎవరికైనా కుల బహిష్కరణ చేసిన,చట్ట రీత్యా నేరమనీ,పంచాయితీ పేరుతో డబ్బులు వసూలు చేయడము చట్ట రీత్యా నేరమనీ, రోడ్డు పై మద్యము సేవించి వాహనాలు నడపడం,చిన్న పిల్లలకి వాహనాలను ఇచ్చినట్లయితే తల్లితండ్రుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామములో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

## సిరిసిల్లలో రథసప్తమి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ విఘ్నేశ్వర ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యనా రాయణ స్వామి జయంతి వేడుకల సందర్భంగా రథసప్తమి కార్యక్రమాన్ని నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని నెహ్రూ నగర్ శ్రీ విఘ్నేశ్వర ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారు సూర్యనారాయణ స్వామి జయంతి సందర్భంగా రథసప్తమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోసికొండ దామోదర్ పంతులు,గోసికొండ సత్యనారాయణ, గోసికొండ రమేష్,తౌటు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకల్లో భాగంగా హెూమము నిర్వహించారు. శ్రీ విఘ్నేశ్వర యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# మహిళలు, చిన్నారుల సంరక్షణే పోలీసుల ధ్యేయం

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ



సూర్య రాజన్న సిరిసిల్ల.

మహిళలు చిన్నారుల రక్షణ ప్రధాన ధ్యేయంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మహిళలు,చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాల ఏర్పాటులో భాగంగా శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో ఏర్పాటుచేసిన భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను అక్కున చేర్చుకొని, కొండంత ధైర్యానిస్తూ, భరోసా సెంటర్ ద్వారా మహిళల, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. భరోసా సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన పోక్సో, అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు సి డబ్ల్యు సి ద్వారా భాదిత మహిళలకు ఆశ్రయం కల్పించడం జరుగుతుందన్నారు. పోలీసు స్టేషన్లో కేసు నమోదు మొదలుకొని, నిందితులకు శిక్ష పడే వరకు భరోసా కేంద్రంలోని సిబ్బంది బాధిత మహిళలకు అండగా నిలుస్తారని ఎస్పీ వెల్లడించారు. వేదింపులు, అత్యాచార బాధిత మహిళలకు, పిల్లకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజిస్ట్ ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందని అన్నారు. మహిళలు మరియు పిల్లల పై జరిగే నేరాలను ,హింసను తగ్గించడమే భరోసా కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం అన్న ఎస్పి, మహిళలు, యువతులు, బాలికలు అన్యాయానికి గురైన ప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ రఘుపతి, ఆర్.ఐ యాదగిరి, భరోసా సెంటర్ రిసేపనిస్ట్ మల్లీశ్వరి.,సపోర్ట్ పర్సన్ అనంత, షీ టీమ్ ఏ.ఎస్.ఐ ప్రమీల, సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీసుల కస్టడీలో కార్పొరేటర్ల భర్తలు, ఇతరులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శివసాయినగర్ కు చెందిన గునుకుల రాజిరెడ్డికి రేకుర్తికి చెందిన భూమి యొక్క నకిలీ ధృపత్రాలు నిజమైనవిగా చూపించి, వివాదాల్లో ఉన్నటువంటి భూమిని చూపి అక్రమంగా కోటి ముప్పై ఏడు లక్షల రూపాయలు వసూలు చేసినందుకు గాను బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులను అదుపులోకి తీసుకొని, జరిపిన విచారణలో వారిపై ఆరోపణలు నిజమైనవిగా గుర్తించి ఈ నెల 09 వ తేదీ శుక్రవారం అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరచగా గౌరవ కోర్టు నిందితులు ముగ్గురికి 14 రోజుల రిమాండ్ విధించి, జైలుకు తరలించిన విషయం విధితమే. ఇదిలా ఉండగా ఈ కేసులో జైలులో నిందితులుగా ఉన్న ముగ్గురైన 17వ డివిజన్ కార్పొరేటర్ భర్త కోల ప్రశాంత్, 18 వ డివిజన్ కార్పొరేటర్ భర్త కృష్ణ గౌడ్, ఏలేటి భరత్ రెడ్డి లను పై కేసుకు సంబంధించి మరింత కీలక సమాచారం సేకరించేందుకు కోర్టు ద్వారా అనుమతి మేరకు ఒక రోజు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ పోలీస్ కస్టడీకి తీసుకున్నట్లు సమాచారం. విచారణలో భాగంగా పోలీస్ కస్టడీలోకి తీసుకున్న నిందితుల కరీంనగర్ లోని ముగ్గురి ఇళ్లల్లో సోదాలు జరిపినట్లు తెలిసింది. ఇట్టి సోదాల్లో నమోదైన కేసుకు సంబంధించిన పలు కీలక డాక్యుమెంట్లను లభించాయని వాటిని కరీంనగర్ రూరల్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారని సమాచారం.

## గుండెపోటుతో ఎస్ఐ మరణం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ లోని సైదాపూర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన లింగారెడ్డి అనే ఎస్సై శుక్రవారం ఉదయం గుండె పోటుతో కరీంనగర్ లో తన ఇంట్లో మృతి చెందా రు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు కొడుకు, కూతురు ఉన్నారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులను కరీంనగర్ అడిషనల్ డిసిపి పరిపాలన సి. రాజు పరామర్శించారు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబ సభ్యులను ఎట్టి పరిస్థితుల్లో అధైర్యపడొద్దని, అన్ని వేళలా పోలీస్ శాఖ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ తో పాటుగా, సీసీఆర్బి ఏసీపీ విజయకుమార్, హుజరాబాద్ ఏసిపి శ్రీనివాసులు, హుజురాబాద్రూరల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ పోలీస్ వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సైదాపూర్ మండల పోలీస్ స్టేషన్ ఎస్సై ఆరోగ్యం తోపాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కార్యకర్తల సత్తా చూపాలి

## - కష్టపడే వారికి కాంగ్రెస్ లో గుర్తింపు - కార్యకర్తల సమావేశంలో వొడితల ప్రణవ్ బాబు

సూర్య, హుజురాబాద్



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు అంకిత భావంతో పార్టీ విజయం కోసం కృషిచేసి ప్రపంచానికి కాంగ్రెస్ కార్యకర్తల సత్తా చూపాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని గణేష్ నగర్ లో గల బాలా ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన వారిని పార్టీ మరువదని ఆయన అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో లక్ష ఓట్ల మెజార్టీ తీసుకొని రావాలని ఆయన అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ లో అన్ని నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నియోజకవర్గంలో ఎక్కువ మెజార్టీ తీసుకొని రావాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ప్రచారాలు చేయాలనీ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పార్టీల అతీతంగా నిరుపేదలు లబ్ధి పొందే విధంగా కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి ఎవరూ వచ్చినా ఊరుకునేది లేదని, పార్టీ కార్యకర్తలకు అందరికీ అండగా ఉంటానని ఆయన అన్నారు. గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా పరిష్కరించుకునేందుకు తన సహకారం తీసుకోవాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, టిపిసిసి సభ్యులు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గూడూరు స్వామి రెడ్డి, సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు వేముల పుష్పలత, స్వామి గౌడ్, తునికి రవి, కడారి తిరుమల, కొలిపాక శంకర్, సునీత, లక్ష్మి, కుర్ర శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సొల్లు దశరథ%శీ%, ఎండీ అఫ్సర్, ఎర్ర రవీందర్, తునికి రవి, మోతే కుమార స్వామి, ఆలీం రియాజ్, కరిమా, నర్సింగం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్పి నీటితో చెరువులకు జలకళ

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

సూర్య,రాయికల్



ఎస్సారెస్పీ నీటి తో చెరువులకు జలకళ సంతరించుకున్నది అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మేడిపల్లి మండలం తొంబా రావుపేట గ్రామంలో డి 52 కెనాల్ తూము ద్వారా రాయికల్ మండల గ్రామాలకు ఎస్సారెస్పీ నీటిని వదలగా గ్రామ రైతు నాయకులతో కలిసి డి 52 తుమును జగిత్యాల శాసనసభ్యులు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారం తో డి52 కెనాల్ కు తుం ను 4 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన అన్నారు. తుం ఏర్పాటు తో చెరువులు జలకళ సంతరించు కున్నాయని, 15 గ్రామాలకు నీటి సదుపాయం, భూగర్భ జలాలు పెరిగాయన్నారు. రాయికల్ మండలం లో 1 కోటి 34 లక్షలతో 6 చెక్ డ్యాం ల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగాయని,రాష్ట్ర ఏర్పాటుకు ముందు వేసవిలో చెరువుల్లో చుక్క నీరు లేని పరిస్థితి అని,నేడు రాయికల్ లో 300 ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరి స్థితి నెలకొందని ఆయన అన్నారు. నేడు ఎస్సారెస్పీ లో 38 టీఎంసీ ల నీరు ఉందని,ఎస్సారెస్పీ స్టేజ్ 1 ఆయకట్టు కు నీటి కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్నీ కోరారు. ఎస్సారెస్పీ నీటిని వరద కాలువ ద్వారా మిడ్ మానేరు తో దిగువ ప్రాంతాలకు తరలించడంను ఖండిస్తున్నా మని అన్నారు. ఎస్సారెస్పీ నీరు వరద కాలువ ద్వారా కిందికి తరలించవద్దు అని,ఎస్సారెస్పీ స్టేజ్ 1 ఆయకట్టు కు సాగు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. మేడి గడ్డ పిల్లర్ ను బాగు చేసి, ప్రాణహిత ద్వారా దిగువ ప్రాంతాలకు నీరు తరలించాలన్నారు. జగిత్యాల రాయికల్,బీర్ పూర్,సారంగా పూర్ ,ధర్మపురి మండలాలకు నీటి కొరత రాకుండా చూడాలి అని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు, రాయికల్ పాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మెన్ గన్నే రాజీరెడ్డి,కౌన్సిలర్ తురగ శ్రీదర్ రెడ్డి,ఎంపీపీ రాజ రత్నాకర్ రావు, నాయకులు భీమాయ్యా,సంగ రమేష్ ,ధర్మారెడ్డి, సంతోష్ రెడ్డి,భుం రెడ్డి,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల అల్పహారానికి 8లక్షల విరాళం

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



పదవ తరగతి పాఠశాల విద్యార్థుల అల్పహారానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్, జమ్మికుంట ఎస్ఆర్కే డైయిరి 8లక్షల విరాళం అందించినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉతీర్ణతను సాధించే దిశగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించడంతో పాటు పాఠశాల అనంతరం అదనపు తరగతులను నిర్వహించడంతో పాటు సాయంత్రం పూట అల్పాహారాన్ని అందించడం జరుగుతుంది. ఈ దిశగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మద్య తరగతి కుటుం బాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించే దిశగా కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు 5 లక్షలు మరియు ఎస్.ఆర్ .కే డైయిరీ జమ్మికుంట 3 లక్షల రూపాయల విరాళం చెక్కును శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికుఅందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్ , జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు నర్సింగరావు, ప్రభాకర్ రావు, ఆనంద రెడ్డి, రాజమౌళి, గిరిదర్, కేశవరెడ్డి, ఎస్.ఆర్.కె. డైరీ జమ్మికుంట సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజలకు రైతులకు కార్మికులకు ఎలాంటి మేలు చేయలేదు

## - ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్

**సూర్య మల్యాల**

కేంద్ర ప్రభుత్వం ప్రజలకు రైతులకు కార్మికులకు ఎలాంటి మేలు చేయలేదని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్అన్నారు దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు కేంద్ర బీజేపీ పాలకులు అమలు చేస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని దానిలో భాగంగా శుక్రవారంఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గడిచిన పదేళ్ల కాలంలో దేశంలోని ప్రజలకు రైతులకు కార్మికులకు ఎలాంటి మేలు చేయలేదు కేవలం పెట్టుబడిదారీ కనసన్నలోనే బిజెపి మోడీ ప్రభుత్వం నడుస్తుందని బ్రిటీష్ కాలంలో పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి పెట్టుబడ



దారులకై కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారు ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లపరం చేస్తున్నదని వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలు తెగ నమ్ముతున్నది కనీస వేతనాలు జీవోలు ఏం లేవని ఎనిమిది గంటల పనికి బదులుగా 12 గంటలు పెంచి సాధారణ సెలవులు కూడా ఇవ్వడం లేదన్నారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం కింద 26,000 ఇవ్వాలని ఈపీఎఫ్వో బోర్డు నుండి కనీస పించను పదివేలకు పెంచాలి కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులకు విడతలవారీగా పర్మినెంట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ లో పైన జీఎస్టీ తగ్గించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇవ్వాలని అన్నారు రైతు కార్మిక ప్రజల సమస్యలు పరిష్కరించాలని అధికార బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పేద వాళ్లకు విద్య వైద్యం కూడు గుడ్డ అందించాలని భారీ పరిశ్రమలు స్థాపించి పేదవాళ్లకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సిపెగడపల్లి మండల కన్వీనర్ రాచర్ల సురేష్ మండల నాయకులు ఉప్పులంచ రాము, విలాసాగరపు రమేష్,వడ్లూరి రాజయ్య,మ్యాక చంద్రయ్య, బోగ అంజయ్య, మల్లారపు అంజయ్య, బొమ్మన నర్సయ్య, బొమ్మన చంద్రయ్య, సిపెల్లి లింగయ్య, బొమ్మనశంకర్, కొత్తూరి చందు, కొత్తూరి లచ్చయ్య, ఎండి గఫూర్ పాల్గొన్నారు.

## కార్మిక కర్షక లోకానికి బిజెపి సర్కార్ తీరని అన్యాయం

**సూర్య, చొప్పదండి**



దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా శుక్రవారం చొప్పదం డి మండల కేంద్రంలో సిఐటియు హమాలీ మున్సిపల్ పవర్ లోన్ ఆటో డ్రైవర్ల సంఘాల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయినా పేద ప్రజలకు కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా రైతులను నాలుగు మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతుల బతుకులు ఆగం చేసిందని అన్నారు.అదేవిధంగా కార్మికులకు పూర్వకాలంలో పోరాడి సాధించుకున్న 39 చట్టాలను గురించి నాలుగు లేబర్ కోట్లు తీసుకువచ్చి కార్మికుల బతుకులు ఆగమైపోతున్నవన్నారు.అధికారంలోకి రాకముందు సమస్యలు పరిష్కరిస్తామని, కనీస వేతనాలు అమలు చేస్తానని ,పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తానని, సకల జనులకు సబ్బండ కార్మిక వర్గానికి ఆదుకుంటానని ,కోటి ఉద్యోగాలు సంవత్సరానికి ఇస్తానని చెప్పిన బిజెపి ప్రభుత్వం ముఖం చాటేసి ఎన్నికల్లోకి రాబోతుందని పేర్కొన్నారు. రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దతించడానికి సబ్బండ కార్మిక వర్గం పూనుకుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమాలి సంఘం నాయకులు కుమారు కనకయ్య శేఖరు సింబయ్య,పవర్లూమ్ సంఘం పవర్లను కార్మిక సంఘం అధ్యక్షుడు కృష్ణ హరి, ప్రధాన కార్యదర్శి మారంపల్లి నాగభూషణం, నరసింహం మున్సిపల్ కార్మిక సంఘం శంకరు, అమరు, అంజి, మల్లేశం తో పాటు 150 మంది పాల్గొన్నారు.

## తెలంగాణ ద్రోహి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఉద్యమ కెరటం మంత్రి పొన్నంను విమర్శించే స్థాయి లేదు

**సూర్య జూలపల్లి**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాట సమయంలో ఉద్యమకారులపై రాళ్లు రువ్విన తెలంగాణ ద్రోహి హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఎదిరించి పోరాడిన తెలంగాణ ఉద్యమ కెరటం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి లేదని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఈర్ల స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సూర్య దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తెలంగాణ ఉద్యమ నేత పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి ఉద్యమ ద్రోహి కౌశిక్ రెడ్డికి లేదన్నారు.తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర వ్యతిరేకులతో కలిసి పనిచేసిన ఉద్యమ ద్రోహి అన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.అలాగే ప్రభుత్వం అధికారంలో ఉండగా దళిత బంధు ఆంక్షలతో నిలుపుదల చేసి ఇప్పుడు మాట్లాడడం అవివేకానికి నిదర్శనమన్నారు.ఎమ్మె ల్యే కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడటం మంచిదని, లేకుంటే ఊరుకోమని మంత్రి పొన్నం ప్రభాకర్ కు వెంటనే క్షమాపణలు చెప్పకుంటే సొంత నియోజకవర్గంలో కూడా తిరగలేవని హెచ్చరించారు

## నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్

**సూర్య మంథని**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈరోజు మంథనిలో సిఐటియు రైతు వ్యవసా య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఈ దేశాన్ని అప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించారని అన్నారు.కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలని మరియు సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి వనజారాణి, సుగుణ, వడ్లకొండ రాజయ్య, చిప్పకుర్తి చందు, సింగారం గట్టయ్య తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా రథ సప్తమి వేడుకలు

**సూర్య -కోరుట్ల**



తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణం, కల్లూర్ రోడ్ జిల్లాపరిషత్ హైస్కూల్ లో రథ సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మనగుడి కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే సూర్య నమస్కారాలు చేయించారు. ప్రముఖ యోగా మాస్టర్ కస్తూరి రాజన్న, యోగ, సూర్యనమస్కారాల విశిష్టతనుతెలియజేస్తూ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా %ుణ%,హిందూ ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా కన్వీనర్ మంచాల జగన్ మాట్లాడుతూ ఆరోగ్యం భాస్కరాదిచ్చేత్.సర్వ జీవులకు ఆరోగ్యం ప్రాసాదించే వాడు సూర్యభగ వానుడు. ఆయుష్షు బ్రహ్మదేవుని వల్ల, ఐశ్వర్యం శివుని వల్ల, సౌభాగ్యం జగన్మాతవల్ల, ఆరోగ్యం సూర్యునివల్ల కలుగుతాయి అని నానుడి సూర్యుని కిరణ ప్రసరమే లేకుంటే శరీరం పని చేయదు. జీవరాశులేవీ పెరగవు అందుకే సూర్యునికి లోకబాంధవుడు అనే పేరువచ్చింది. సృష్టికంతటికీ నేత్ర స్వరూపుడు సూర్యుడు. జగత్తు సృష్టి స్థితి లయాలకు కారణభూతుడు ఆయనే. మూడు వేదాలే స్వరూపంగా కలవాడు. సత్త్వము, రజస్సు, తమో గుణములను ధరించిన వాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల స్వరూపం సూర్యభగవానుడే అని అన్నారు. అందుకే టి.టి.డి మన ఆచార సాంప్రదాయాలను భావితరాలకు అందించడానికి ఈ కార్యక్రమం చేపట్టింది అన్నారు. ముందుగా విద్యార్థిని విద్యార్థులచే ఆదిత్య హృదయం పారాయణం తెలుగు ఉపాధ్యాయులు కటుకోజ్వల మనోహరాచారి చేయించి సూర్యభగవానునికి క్షీరాన్నం నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి,ఉపాధ్యక్షులు చందా నాగరాజు, చింత మోహన్,చాప్ల లక్ష్మినారాయణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

### - సమస్యలుంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి.

### - కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై బి ఓంకార్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



శాంతి భద్రతల పరిరక్షణే తమ ధ్యేయమని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై బి ఓంకార్ పేర్కొన్నారు. శు క్రవారం కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు 24 గంటల పాటు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. మహిళా రక్షణ కోసం షీ టీంలు పనిచేస్తాయని, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. సమాజంలో శాంతిభద్ర తలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తా మన్నారు. యువత సైబర్ నేరగల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఎకౌంటు నెంబర్లు కానీ వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దన్నారు. ఇలాంటి సమస్యలున్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బి ఓంకార్ కు బదిలీపై వెల్తున్న ఎస్ఐ టి శ్రీనివాస్ కు సిబ్బందితో పాటు, ఆయా పార్టీల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మంథని మున్సిపల్ చైర్ పర్సన్ మరియు వైస్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాసం

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లికుమార్ లపై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లు మంథని ఆర్డిఓ హనుమ నాయక్ శు క్రవారం వెల్లడించారు. అవిశ్వాసంలో తొమ్మిది మంది కౌన్సిలర్లు పాల్గొనడం తో చైర్మన్, వైస్ చైర్మన్లు వారి పదవులు కొల్పోయారు. మంథని మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్లపై 9 మంది కౌన్సిల్ సభ్యుల సంతకాలతోకూడిన అవిశ్వాస నోటీసును ఈనెల 1న జిల్లా కలెక్టరుకు అందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని ఆర్డీవో అధ్యక్షతన శుక్రవారం మంథని మున్సిపల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు ఇచ్చిన అవిశ్వాసం నోటీసుకు అనుకూలంగా 9 మంది మద్దతు తెలిపారు. దీంతో మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్లు పదవులు కోల్పోయినట్టు ఆర్డీవో పేర్కొన్నారు. అవిశ్వాసానికి అనుకూలంగా చేతులు ఎత్తిన వారిలో గుండ విజయ లక్ష్మి, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర, వడ్ల కొండ రవి, శ్రీపతి బానయ్య ,పెంద్రు రమ, వేముల లక్ష్మి, చొప్పకట్ల హనుమంతు, కొట్టె పద్మలు హాజరయ్యారు.

## ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవు

### -కోరుట్ల తాసిల్దార్ కిషన్

**సూర్య- కోరుట్ల**



ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని కోరుట్ల తాసిల్దార్ కిషన్ హెచ్చరించారు. ఇల్లు లేని వారు తాసిల్దార్ ,ఆర్డీవో కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఏ ఆర్గనైజ్ సంస్థలు చెప్పిన ప్రభుత్వ స్థలములో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టి నష్టపోవద్దని ప్రజలకు సూచించారు. శుక్రవారం కోరుట్ల పట్టణ శివారులో నీ జంబి గద్దె ప్రాంతంలో 923 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ స్థలములో సిపిఎం ఆధ్వర్యంలో నిర్మించుకున్న ఇండ్లను, గుడిసెలను పోలీసుల, రెవెన్యూ సిబ్బంది సహాయంతో కూల్చివేశారు. అక్రమంగా నిర్మించుకున్న వారు ఆందోళన చేసే అవకాశం ఉన్నందువల్ల పోలీసులు వారిని ముందస్తుగానే అదుపులోకి తీసుకున్నారు. గత కొన్ని రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెల పోరాటం జరుగుతుంది. ఇప్పటికే చాలాసార్లు పోలీస్, రెవెన్యూ అధికారులు గుడిసెలను కూల్చివేసి హెచ్చరికలు జారీ చేసిన వినకుండా కొందరు గుడిసెలతోపాటు ఇండ్లను కూడా నిర్మించుకున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీ నాయకులు ఇక్కడే పట్టాలు ఇప్పిస్తామని వాగ్దానం చేయడంతో కొందరు గుడిసెల స్థానంలో ఇండ్లను కూడా నిర్మించుకోవడం విశేషం. ఇల్లు లేని పేదవారితో పాటు కొందరు పట్టణంలో ఇల్లు ఉన్నా కానీ ప్రభుత్వ స్థలంలో స్థలాన్ని ఆక్రమించుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జాతీయ రహదారి 63 భూ సేకరణ లో భాగంగా ఇదే స్థలము నుండి జాతీయ రహదారికి కేటాయించడంతో దానికోసం ఈ ఇండ్ల నిర్మాణాన్ని క్లియర్ చేయడానికి ఈ ఇండ్లను ఖాళీ చేసి కూల్చి ఇస్తున్నామని అధికారులు తెలిపారు. రాజకీయ నాయకుల మాయ



మాటలకు నమ్మి ఇండ్లను నిర్మించుకున్నామని ఇళ్లను కట్టుకున్న బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కమిషన్లతో జేబులు నింపుకున్నారు తప్ప ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించలేదు

## – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఫిబ్రవరి 16చౌరస్తాల సుందరీకరణ పేరుతో స్మార్ట్ సిటీ నిధులను ప్రణాళిక లేకుండా ఇష్టారాజ్యంగా ఖర్చు చేసి కమిషన్లతో జేబులు నింపుకున్నారు తప్ప ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంలో నాటి బీఆర్ఎస్ పాలకులు ఘోరంగా విఫలమయ్యారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ ఆరోపించారు. శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో రమేష్ ఈ విధంగా పేర్కొన్నారు. నగరంలోని మారుతీ నగర్ పదవ చౌరస్తాను. కేబుల్ బ్రిడ్జి బైపాస్ రోడ్డు చౌరస్తాను. అశాస్త్రీయంగా ప్రణాళిక లేకుండా నిర్మాణాలు చేసి జేబులు నింపుకున్నారు తప్ప ప్రజలకు సరైన వసతులు కల్పించలేదని ప్రజా సౌకర్యం కోసం ప్రజా రవాణా కోసం ఇలాంటి ఆలోచన లేకుండా నిర్మాణాలు చేస్తే నేడు ప్రజల ప్రాణాలు గాలిలో కలుసుకున్నాయని ఎందుకు నాటి బీఆర్ఎస్ పాలకులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరాన్ని విశ్వ నగరం చేస్తామని చెప్పి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తామని చెప్పిన నాటి బీఆర్ఎస్ పార్టీ మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ నేడు బైపాస్ రోడ్ కేబుల్ బ్రిడ్జి ఇది చౌరస్తాలో రెండు పెద్ద ప్రమాదాలు జరిగాయని ఇప్పుడు తాను ఏం సమాధానం చెబుతారని మొహం ఎక్కడ పెట్టుకుని మాట్లాడతారని ప్రశ్నించారు. కరీంనగర్ విశ్వ నగరం కాదు కదా ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని కరీంనగర్ స్మార్ట్ సిటీ అంటే పైన పటారం లోన లొటారం అన్న చందంగా మారిందని ఎద్దేవా చేశారు. చౌరస్తాలను అశాస్త్రీయంగా ప్రణాళిక లేకుండా నిర్మించి ప్రజల ప్రాణాలను బలిగొంటున్న బాధ్యులైనటువంటి నాటి బీఆర్ఎస్ పాలకుల నుండి మున్సిపల్ అధికారుల నుండి కాంట్రాక్టర్ల నుండి డబ్బులను రికవరీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌరస్తాల సుందరీకరణ పేరుతో లక్షలాది ప్రజాధనం



దుర్వినియోగం చేసిన నాటి టిఆర్ఎస్ పాలకులపై అధికారులపై కాంట్రాక్టర్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరారు. స్మార్ట్ సిటీ నిధులను చౌరస్తాల సుందరీకరణ పేరుతో దుర్వినియోగం చేస్తున్నారని ఆశాస్త్రీయమైన అసంబద్ధమైన నిర్మాణాలు చేస్తున్నారని నాడు బిజెపి పార్టీ గొంతెత్తి నినాదించి ఆందోళన కార్యక్రమాలు చేపడితే నాటి పాలకులు పెడచెవిన పెట్టారని అధికారులు పట్టించుకోలేదని గుర్తు చేశారు. తక్షణమే నాటి పాలకుల నుండి అధికారుల నుండి డబ్బులు రికవరీ చేయాలని బాధ్యులైనటువంటి పాలకులపై అధికారులపై కాంట్రాక్టర్లపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలకు శ్రీకారం చుడుతుందని హెచ్చరించారు.

# ఓసీపీ-1 ప్రాజెక్ట్ ను సందర్శించిన సిపిపి జిఎం జక్కం రమేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–1 ప్రాజెక్ట్ ను సిపిపి జిఎం జక్కం రమేష్ సందర్శించారు. ఓసీపీ–1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ జీఎం జక్కం రమేష్ ఆహ్వానించి వివరాలు తెలియజేశారు. అనంతరం ఓసి 1 వ్యు పాయింట్ నుండి గనిని వీక్షించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే కొత్తగా ప్రారంభం కానున్న రామగుండం కోల్ మైన్ మరియు జిడికె ఓసి–10 ఎక్స్ ప్యాన్షన్ కొరకు ప్రతిపాదనలు మరియు సర్వే చేసిన ఏరియాని మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఓసీపీ–1 ప్రొడక్షన్ స్థితి గతులను, యంత్రాల వినియోగం మరియు వాటి పనితీరు మొదలైన అంశాలపై చర్చించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఓసీపీ–1 ప్రాజెక్టుకు నిర్దేశించిన లక్ష్యాన్ని 55 రోజులు ముందుగానే సాధించినందుకు ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ, మేనేజర్ ఉదయ్ హరిజన్, పిఈ ఆర్.శ్రీనివాస్, ఇతర అధికారులు, సూపర్వైజర్లు మరియు యూనియన్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలిషా, పిఈ ఆర్.శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ హరిజన్, సేఫ్టీ ఆఫీసర్ కోటయ్య, సర్వే ఆఫీసర్ యానాది శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**సూర్య, హుజురాబాద్**




మన దేశ భవిష్యత్తులో నిర్ణయించే రేపటి పౌరులైన నేటి బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుజాత అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని టెట్రా హెడ్రాన్, ఎంజెపి, గురుకుల పాఠశాలలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి శాంత, డాక్టర్ మధుకర్, డాక్టర్ మౌనిక, హుజురాబాద్ ఎంఈఓ కేతిరి వెంకట నరసింహారెడ్డి, ఏవో చందుపట్ల సునీల్ కుమార్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ తిరుపతమ్మ తదితరులు మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లో బాలికల యొక్క రక్షణ పరిరక్షణకు దోహదపడే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, స్మార్ట్ ఫోన్ వినియోగం, చిన్న వయసులో వాహనాలు నడపడం, డ్రగ్స్, చెడు అలవాట్లకు బానిస అవడం, బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, బాల కార్మికులు, బడి బయట ఉన్న పిల్లలు అనేక సమస్యల పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సతీష్ రెడ్డి, రోహిణి, ప్రిన్సిపాల్ మీనాక్షి నరేష్, ఐసిపిఎస్ రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్ వైజర్ దూడం కుమారస్వామి, ఆర్పి సమీనా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి కొత్త గనులు కేటాయించండి

## -కోల్ సెక్రెటరీ ని కోరిన ఐఎన్ టీయుసీ నేత బి.జనక్ ప్రసాద్

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణ కొంగు బంగారం సింగరేణి కాలరీస్ కు నూతన బొగ్గు గనులు కేటాయించాలని శుక్రవారం రాష్ట్రానికి వచ్చిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా ను ఐఎన్ టియుసి నేత బి.జనక్ ప్రసాద్ కోరారు. సింగరేణి సంస్థకు కొత్త గనులు కేటాయించడం ద్వారా కార్మికుల సంఖ్య పెరగడంతో పాటు, ఇప్పుడున్న దాదాపు 40 వేల మంది కార్మిక కుటుంబాల కు భరోసా ఇచ్చిన వారు అవుతారని అన్నారు. రాష్ట్ర, దేశ అవసరాలకు కూడా తగినంత బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. 2030 నాటికి సింగరేణి సంస్థలో ఇప్పుడున్న బొగ్గు గనులు మూతపడి క్లిష్ట పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉన్న నేపథ్యంలో కొత్త బ్లాకులను కేటాయించి 13 దశాబ్దాల చరిత్ర గల సింగరేణిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దేశ బొగ్గు అవసరాలు తీర్చడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందని, థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్తు రంగాల్లో కూడా ప్రవేశించిన సింగరేణి సంస్థ దేశానికే ఆదర్శంగా ఉందని అన్నారు. ఇటువంటి సంస్థను కాపాడుకోవడం ద్వారా సింగరేణి ఆధారిత పరిశ్రమలు, ప్రజలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందని వివరించారు. ఈ సందర్భంగా కోల్ సెక్రెటరీ కి జనక్ ప్రసాద్ ఇట్టి విషయాలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కోల్ సెక్రెటరీ అమ్రిత్ లాల్ మీనా మాట్లాడుతూ సింగరేణి సంస్థను తప్పకుండా కాపాడుకుంటామని, సింగరేణి భవిష్యత్ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పడంతో జనక్ ప్రసాద్ సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదురుగా ఉన్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ కర్ణ నాయక్ మరియు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గోళ్ళ రమేష్ ల సమక్షంలో సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతికి చేసిన సేవలను కొనియాడమే కాకుండా వారికి ఘనంగా పూలమాలలతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం హెడ్ ఆఫీస్ లోని జిఎం (పర్సనల్) కట్ట బసవయ్య, మరియు జిఎం (సెక్యూరిటీ) దీక్షితులు చేతులమీదుగా నూతన కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు సింగరేణిలోని స్పెషల్ క్యాజువల్ లీవ్ ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15వ తారీఖున బంజార ఉద్యోగులకు కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జనరల్ సెక్రటరీ అజ్మీర శంకర్ నాయక్, ఆర్జీ–1 జనరల్ సెక్రటరీ చందర్, ఆర్జీ–3 సెక్రటరీ మాణిక్ రామ్, కార్పొరేట్ గుగులోత్ రమేష్, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అడిషనల్ జనరల్ మేనేజర్ బీభత్స, పర్సనల్ మేనేజర్ ప్రభాకర్ రావు, సెక్యూరిటీ ఆఫీసర్ వేణుమాధవ్ కూడా పాల్గొన్నారు.

# బీసీల కులగణన బిల్లు అసెంబ్లీలో పెట్టడం పై హర్షం

**సూర్య కోరుట్ల**



రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీల కుల గణన తీర్మానం పెట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టిందనీ బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. బిల్లు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు ,బీసీల కులగణన బిల్లు ద్వారా రాష్ట్రంలో బీసీల యొక్క ఆర్థిక ,రాజకీయ, సామాజిక అభివృద్ధికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడియాత్రలో ఓబీసీ ల కులగణన చేస్తామని చెప్పారని, ఇచ్చిన మాట ప్రకారాం ఓబీసీ కులగణన బిల్లు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. అసెంబ్లీలో బీసీల కులగణనబిల్లును తీర్మానించడం ద్వారా బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ,ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్కి ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ %ఎ.శ్రీ.ఖ% అడ్లూరి లక్ష్మన కుమార్ కి, ప్రభుత్వ విప్ %ఎ.శ్రీ.ఖ% అది శ్రీనివాస్కి ,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు కి , ఈ సందర్భంగా బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డ వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# వైస్ చైర్మన్ మహిళా అని అవిశ్వాస తీర్మానం పెట్టారా

## – కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అనురాధ.

**సూర్య,రాయికల్3**



పట్టణంలో అవిశ్వాస తీర్మాన ప్రక్రియ ప్రజల్లో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠత రేగిందని,అవిశ్వాస తీర్మానం పెట్టిన పదిమంది కౌన్సిలర్ లు ఒకే పార్టీకి చెందిన ఒకే కుటుంబంలో ఉండేవారని వాళ్ళు ఎం ఆశించి అవిశ్వాసం పెట్టారో ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మ్యాకల అనురాధ ప్రశ్నించారు. పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైస్ చైర్మన్ గల రమాదేవి గత మూడు సంవత్సరాలుగా తోటి కౌన్సిలర్లకు నచ్చడం లేదని, వైస్ చైర్మన్ మహిళా కాబట్టే మీకు నచ్చడం లేదా అని ప్రశ్నించారు.వారికి వ్యతిరేకంగా తీర్మానం పెట్టి మరల వారం రోజులకే వెనక్కి తగ్గడం వెనుక, చైర్మన్,వైస్ చైర్మన్ వారికి మళ్లీ నచ్చడం వెనుక ఏం జరిగిందో ఎం లావాదేవీలు,రాజకీయ లబ్ధి,స్వ ప్రయోజనాలు ఏం నెర వేరాయో ప్రజలకు టిఆర్ఎస్ కౌన్సిలర్ లు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.గత మూడు నెలలుగా పురపాలక సంఘంలో పారిశుధ్య లేమి ఏర్పడిందని,చెత్త ఆటోలు నడవడం లేదని,సిబ్బంది లేరని,ఫాగింగ్ చేయకపోవడంతో ప్రజలు అనారోగ్యాల పాలయితున్నారని ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి స్వలాభపేక్షతో జల్సాలు,స్వార్థ ప్రయోజనాలకు చేకూర్చుకోవడం కోసం ఇలా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ఆమె అన్నారు. ప్రజలు స్వార్థపరులైన వారి కాకుండా,నిత్యం ప్రజల్లో ఉండే నాయకులను భవిష్యత్తు ఎన్నికల్లో ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సూర్య, హుజురాబాద్**



మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు హుజురాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్త బంద్ ను పురస్కరించుకొని కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు పరచాలని అన్నారు. పదివేల రూపాయల పింఛన్లు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సరఫరా బిల్లులను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# రామగిరి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందీప్

**సూర్య, సెంటినరీ కాలనీ 09 :**



రామగిరి మండల ఎస్సైగా కాత్రపు సందీప్ కుమార్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన కటికే రవిప్రసాద్ రామగుండం విఆర్ కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ లో ఎస్సైగా పనిచేస్తున్న కాత్రపు సందీప్ కుమార్ రామగిరి కి వచ్చారు.

# రైతులందరు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి

**-ఏపీఏ ఎస్వోటు జీఎం డి.బైద్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతులందరు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని ఏపీఏ ఎస్వోటు జీఎం డి.బైద్య అన్నారు. రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం-శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి ముంపు గ్రామాలైన లద్నాపూర్ గ్రామ రైతులకి సేంద్రియ పద్ధతిలో పండ్లు మరియు కూరగాయల సాగు అనే అంశం మీద శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్వోటు జిఎం డి. బైద్య విచ్చేసి సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.సేంద్రియ కూరగాయల సాగు మార్కెట్ లో మంచి లాభదాయకంగా ఉందని దీంతో రైతులకి ఆరోగ్యం మీద అవగాహన కల్పించడంతో పాటు మంచి లాభాలను ఇస్తుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమంను రైతులందరూ వినియోగించుకొని సేంద్రియ వ్యవసాయం మీద దృష్టి సారించాలని కోరారు. కృషి విజ్ఞాన



కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.శ్రీనివాస్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. ఈ సేంద్రియ వ్యవసాయం కార్యక్రమంను సింగరేణి ముంపు గ్రామాలైన 10 వివిధ గ్రామాలలో నిర్వహించబోతున్నామని తెలిపారు. అదే విధంగా మహిళలకు మగ్గం డిజైనింగ్ మరియు అద్దకం డిజైనింగ్ మీద శిక్షణా కార్యక్రమం ఇదివరకే ప్రారంభించామని తెలిపారు. మరిన్ని రైతు అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను సింగరేణి వారి సహకారంతో రాబోవు కాలంలో చేపడతామని తెలిపారు. లద్నాపూర్ గ్రామ రైతు కొండు బాపన్న మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగు శిక్షణ కార్యక్రమంను తమ గ్రామ రైతులు పరిపూర్ణంగా వినియోగించుకోవాలని, ముందు కృషి విజ్ఞాన కేంద్రం వారు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను తమ గ్రామంలో నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు వనం రామచంద్ర రావు మాట్లాడుతూ తమ గ్రామ మహిళలకు కూడా మగ్గం డిజైనింగ్ మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించవలసిందిగా కృషి విజ్ఞాన కేంద్రం వారిని కోరారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు రైతులకు చాలా వరకు లబ్ధి చేకూరతాయని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్త డా. వినోద్ కుమార్ మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు మరియు పండ్లకు మంచి మార్కెట్ ధర ఉందని, రైతులు ఈ విషయంను గమనిస్తూ రసాయన ఎరువుల వాడకంను తగ్గించాలని తెలిపారు. చివరగా గ్రామ రైతులకు 250 మామిడి మొక్కలు, 250 నిమ్మ మొక్కలు, 50 ఉసిరి మొక్కలను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ మొక్కలను శాస్త్రవేత్తల బృందం సూచించిన సూచనల మేరకు సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లద్నాపూర్ గ్రామ రైతులు మరియు కె.వికె శాస్త్రవేత్తల బృందం, పంచాయతీ సెక్రటరీ పోషం, పాల్గొన్నారు.

## కష్టపడ్డాడు సర్కారు కొలువు సాధించాడు

**- నేటి యువతకి ఆదర్శంగా నిలిచాడు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణానికి చెందిన రాసకట్ల సాయి చేతన్ M.tech, M.Lisc చదివిన అతను గత కొన్ని సంవత్సరాలుగా గా పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నాడు .అతని అర్హతను బట్టి కొన్ని పరీక్షలు రాసాడు.అందులో కొన్ని జాబ్స్ వచ్చినట్టే వచ్చి చేజారి పోయాయి. ఆ సమయంలో అతను చాలా బాధ పడేవాడు. అలా అని తను తన ప్రిపరేషన్ ని మధ్యలో విడిచి పెట్టలేదు.చాలా మంది చాలా రకాలుగా ఎన్నో మాటలు అనేవారు జాబ్ రాలేదు అని జాబ్ రాదు అని అలాంటి సమయం లోనే తనతో పాటు సర్కారు కొలువు కోసం తనతో పాటు చదువుకున్న తన స్నేహితుడు పంచాయతీ సెక్రటరీ మల్లేష్ నింపిన మనోస్తర్యం తో ప్రిపరేషన్ కొనసాగించినాడు.దానితో ఇటీవల వెలువడిన గురుకుల లైబ్రేరియన్ ఫలితాలలో జోనల్ లెవల్ లో 5వ ర్యాంక్ సాధించి తను అనుకున్న లక్ష్యం నెరవేర్చుకుని హైదరాబాద్ లో లాల్ బహుదూర్ స్టేడియంలో గురుకుల నియామక పత్రాల పంపిణీ లో పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు.నేటి యువతకి ఆదర్శంగా నిలిచాడు.

## స్వార్ధ ప్రయోజనాలకోసం అవిశ్వాసం నాటకం

**- బీజేపీ నాయకుల విమర్శ.**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో భారతీయ జనతా పార్టీ పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ కల్లెడ సునీత ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఆటంకంగా,స్వార్ధ ప్రయోజనాల కోసం మున్సిపల్ అవిశ్వాసం తీర్మానం పెట్టి కౌన్సిలర్లు నాటకం ఆడుతున్నారని విమర్శించారు.ప్రజలపై పట్టింపు లేదని,స్వలాభం కోసం అవిశ్వాస తీర్మానం నాటకం తెరమీదికి తెచ్చారని అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కల్లేడ ధర్మపురి మాట్లాడుతు అవిశ్వాస తీర్మానం పెట్టిన టిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రస్తుతం కనిపించడం లేదని, మీడియాలో గోవా వార్త కథనాలు,రాజకీయాలను మరింత దిగ జార్చయని,అభివృద్ధి చేయడం చేతకాక ఇలాంటి నాటకాలకు పురిగొల్పుతున్నారని,కమిషన్లకు కుక్కర్తి పడి,వారి పార్టీ నాయకులను వారే చేసే ప్రయత్నం చేశారని, దిగజారుడు రాజకీయాలకు పట్టణం కేంద్ర బిందువుగా తయారు చేస్తున్నారని ఆరోపించారు. పట్టణ ప్రజలు భవిష్యత్తు ఎన్నికలలో అభివృద్ధికి ఆటంకంగా మారిన,లాభాల కోసం స్వార్ధంగా వ్యవహరించే ఈ నాయకులను ఆదరించ వద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుర్మా మల్లారెడ్డి, రవి, సుమన్, బన్న సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సరైన యాజమాన్య పద్ధతులు అవలంభించాలి

**- ఏవో సునీల్ కుమార్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



రైతులు తమ వరి పంట సాగు చేసే సమయంలో సరైన యాజమాన్య పద్ధతులు అవలంభించాలని హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి చందుపట్ల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన హుజురాబాద్ మండలం చెల్పూర్, రాజపల్లి గ్రామాలలో వరి పంట క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కాండం తొలుచు పురుగు, అగ్గితెగులు, కాండం కుళ్ళ తెగులు పోవాలంటే వాలిడామైషన్ (లేదా) కాసుగమైనన్ ఎకరానికి, మండలి తోలుచు పురుగు నివారణకు కోరాజికి, కొల్లాప్పూర 36 గుళికలు 10 కేజీ వారానికి (లేదా) కార్టాప్ హైడ్రో క్లోరైడ్ పిచికారి చేయాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో ఏఈవో రాజేష్, రైతులు పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గం లోని పలు సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం రోజు శాసనసభలో మాట్లాడే అవకాశం వచ్చిన సందర్భంలో నియోజక వర్గం లోని పలు ప్రధాన సమస్యలను, అభివృద్ధి గురించి పూర్తి స్థాయిలో సభ దృష్టికి ముఖ్యంగా మంత్రులు,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకరావడంతో చొప్పదండి నియోజకవర్గం లోని ప్రజలు పార్టీలకు అతీతంగా అభినందిస్తున్నారు. జీరో అవర్ లో నూతనంగ ఎన్నిక అయిన ఎమ్మెల్యేలకు శాసన సభ స్పీకర్ అవకాశం ఇచ్చారు. దీంట్లో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కొడిమ్యాల మండలం లోని నల్లగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం ను అభివృద్ధి చేయాలని, ప్రత్యేక నిధులను కేటాయించాలని,కొడిమ్యాల మండలం లోని పోతారం రిజర్వాయర్ ఆనకట్ట ఎత్తు పెంచాలని,మల్యాల మండలం లోని కొండగట్టు దేవస్థానకి ప్రత్యేకంగ నిధులను కేటాయించి అభివృద్ధి చేయాలని, బోయిన్ పల్లి మండలం లోని మిడ్ మానేర్ లో నష్టపోయిన స్తానిక ప్రజలకు న్యాయం చేయాలని,గంగాధర మండలం లోని నారాయణపూర్ రిజర్వాయర్ కు కుడి, ఎడమ కాలువల నిర్మాణం ను పూర్తి చేయాలనీ,గంగాధర మండల కేంద్రములో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని,చొప్పదండిలో లెదర్ పార్కును ఏర్పాటు చేయాలని, వరద కాలువ ద్వారా తూములు నిర్మించి నియోజక వర్గం లోని రైతాంగానికి సాగు నీరు ను పూర్తి స్థాయిలో అందించాలని, గత సంవత్సరం లో అకాల వర్షాల వల్ల రోడ్లు, చెక్ డ్యామ్ లు, కల్వర్టులు, దెబ్బతిన్నాయి కాబట్టి వాటిని బాగు చేయాలనీ, శాసన సభ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేకంగ మాట్లాడి సంబంధిత మంత్రులు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుక వెళ్ళారు. దీంతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం ను తప్పకుండా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మిగత సమస్యలను పరిశీలించి తప్పకుడ అభివృద్ధి చేస్తామని చొప్పదండి నియోజక వర్గం అభివృద్ధి కి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు పూర్తి స్థాయిలో అండగ ఉంటామని తెలిపారు. ఈ సంధర్భంగా మొదటి సారి ఎమ్మెల్యే గా గెలిచిన మేడిపల్లి సత్యం శాసన సభ లో నియోజక వర్గం లోని ప్రధాన సమస్యల గురించి మాట్లాడిన విధానమును నియోజక వర్గం లోని ప్రజలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను అభినందిస్తున్నారు.

## కమాన్ పూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ ఎస్సైగా మామిడాల చంద్రశేఖర్ బాధ్యతల ను స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన బేతి రాములు భీమారం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో గోదావరిఖని టూ టౌన్ లో ఎస్సైగా పనిచేస్తున్న మామిడాల చంద్రశేఖర్ కమాన్ పూర్ కు వచ్చారు. 2014లో ఎస్ఐగా ఉద్యోగంలో చేరి చొప్పదండి హుజురాబాద్ హాజీపూర్ చెన్నూరు గోదావరిఖని టూ టౌన్ లలో ఎస్ఐగా పని చేశారు. దీంతో కమాన్ పూర్ లో బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ బాలాజీ నాయక్, హెడ్ కానిస్టేబుల్ రహీం, వీరేశం, తిరుపతి, ఖలీల్, సిబ్బంది జంగిలి రమేష్, బాలకృష్ణ, శ్రీలత, అశోక్, సతీష్, అంజలి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాయికల్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ పై వీగిన అవిశ్వాస తీర్మానం

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి లపై సొంత పార్టీ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీవో నర్సింహా మూర్తి తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ప్రత్యేక సమావేశానికి 12 మంది సభ్యులకు గాను ప్రతిపక్షానికి చెందిన కాంగ్రెస్,బీజేపీ ఇద్దరు సభ్యులు హాజరైనట్లు తెలిపారు.దీంతో చైర్మన్ మోర హన్మాండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి లపై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగి పోయినట్లయింది.దీంతో గత కొద్ది రోజులుగా సాగుతున్న ఉత్కంఠతకు తెర పడినట్లయింది.

## మండల ఎంపీడీఓగా దేవరకొండ ఉమేష్ బాధ్యతలు స్వీకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పుర్ మండల ఎంపిడివోగా దేవరకొండ ఉమేష్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపిడివో దేవరకొండ ఉమేష్ ను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేటి నుండి అయ్యప్ప స్వామి పున ప్రతిష్ట మహోత్సవాలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో శబరిమలగా పేరుగాంచిన అయ్యప్ప దేవాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అయ్యప్ప స్వామి పున ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాయప్ప ట్రస్ట్ చైర్మన్ చెన్నమనేని నివేదిత కృష్ణారావు, హిమమంతరావు తెలిపారు.ఈనెల 17 నుండి మొదలుకొని 19వ తేదీ వరకు పున ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు.ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు17 శనివారం రోజున యాగశాల సంస్కారం గణపతి పూజ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని,18 ఆదివారం రోజున ధ్వజస్తంభశికర ప్రతిష్ట మధ్యాహ్నం 11 గంటల 30 నిమిషాలకు మాతలచే కుంకుమ పూజ కార్యక్రమం,19 సోమవారం నాడు స్వామి వారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించబడుతుందని,అనంతరం హాజరైన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇట్టి అయ్యప్ప స్వామి పున ప్రతిష్ట కార్యక్రమాలు వేద పండితులు శ్రీ శ్రీశ్రీ భారతి తీర్థ స్వామి,మధుసూదనానంద సరస్వతి స్వామి, బ్రహ్మశ్రీ గంగవరం నారాయణ శర్మ,విజయ రాఘవ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## కార్మికుల పట్ల మోడీ ద్వంద వైఖరిని ఎండగడదాం

**సూర్య, వీణవంక**



దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామీణ భారత్ బంద్ నిర్వహించడం జరుగుతు ఒదని సిఐటియు మండల కన్వీనర్, హమాలి జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ పేర్కొన్నారు. వీణవంక మండల కేంద్రాల్లో మండల తహశీల్దార్‌కి కార్మిక, కర్షక సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులను కాపాడడం వేతనాలు సౌకర్యాలు కల్పించడంలో పెట్టుబడిదారులకు ఆదర్శ యజమానిగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తు న్నదని, కార్మిక హక్కులను కాలరాస్తున్నదని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నిక ల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తుందని, వ్యవసాయ పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ సంపదలను, రవాణా, బ్యాంకులు, ఎల్ఐసి తదితర సంస్థలన్నీటిని ఆదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పుతోందని తెలిపారు. ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యవసర వస్తువులన్నిటిని పైన జివిస్టి పేరుతో పన్నులు పెంచిందని, గత 12 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల అదాని, అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఒకలక్ష యాభై వేల మంది బలన్మరణం పాలయ్యారని అన్నారు. అందుకని కార్మిక వర్గం బలం ఏమిటో పార్లమెంట్ ఎన్నికల్లో చూపించా లని తెలియజేశారు. ఐక్య కార్యచరణ పై మాత్రమే ఆధారపడి కార్మిక హక్కులను సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ డి. వెంకటేష్, జిపి మండల అధ్యక్ష కార్యదర్శులు మహంకాళి కొమురయ్య, మిట్టపల్లి సదానందం, జిల్లా కమిటీ సభ్యులు కంద కేషన్ రావు, కండే సదయ్య, హమాలి మండల నాయకులు మర్రి రవీందర్, భద్రయ్య, నాగరాజు, సాగర్, ఆటో యూనియన్ నాయకులు రవి, మల్లయ్య, శ్రీనివాస్ తదితరులు 100 మంది కార్మికులు పాల్గొన్నారు.